వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 08, సెప్టెంబర్ 2025 16 పేజీలు



# అనుమతి లేకుండా కెనాల్ మొరమును తరలింపు

16వ పేజీలో...



# అన్నదాతలకు తప్పని.. యూరియా కష్టాలు



-మధ్యరాత్రి నుండి క్యూ లైన్‌లో రైతులు
-మా గోడును పట్టించుకునే వారే

16 లో..

నల్లబెల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఆరు కాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు యూరియా తిప్పలు తప్పడం లేదు అంటే అది నిజమే అనుకోవాలి. యూరియా ఎప్పుడు వస్తుందో

# కమిషనర్ గారు.. జర దేఖో..

అడ్డదారిలో మల్టీపుల్ కాంప్లెక్స్‌కు అనుమతులు...

పబ్లిక్ రోడ్ ఆక్రమించుకొని మల్టీపుల్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రయత్నం...

డాకుమెంట్లు మార్చి రోడ్ ను మాయం చేసిన వైనం...

ఆయనకు అసలు కంటే కొసరే ఇష్టం.

కాంట్రావెర్సీ లెండి అయన కొనడు...

నగరం లో బడా బట్టల వ్యాపారి అక్రమ వ్యాపార సామ్రాజ్యం లు ఎన్నో..

మామూళ్లతో మున్సిపాలిటీ అధికారులకు ఎర

హన్మకొండ బ్యూరో.సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఆయనోక బడా బట్టల వ్యాపారి.ఎక్కడ కొన్న కొంత ఆక్రమణ ఉంటేనే ఆయనకు తృప్తి.అస్సలు కంటే కొసరు రుచి అన్నట్టు.ఆయన ఏమి కొన్నా, కట్టిన అందులో కొంత కొసరు ఉండాలే. అప్పనంగా, ఆక్రమణ ఉంటేనే ఆయన డీల్ కు మొగ్గు చూపుతాడు. హన్మకొండ లో హంటర్ రోడ్ ప్రాంతం లో అప్పట్లో ఒక మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ నిర్మాణం లో కూడా అంటే.వరంగల్ చౌరస్తా లో ఒక కాంప్లెక్స్ విషయంలో కూడా అదే అలవాటు. ఆయనకు కొంత ఆక్రమించు కుంటే ఆయనకు తృప్తి. అదే తరహాలో మరో మల్టీపుల్ కాంప్లెక్స్ కు అడ్డదారులు తేరా లేపారు ఆయన. కొత్త కాంప్లెక్స్ వివరాలు హన్మకొండ పట్టణంలోని కోర్టు కాంప్లెక్స్ ను ఆనుకుని ఉన్న ఇంటి నెంబర్: 25363, !! 2 535/1 గల పాత పెట్రోల్ బంక్, కమర్షియల్ రేకుల బిల్డింగ్, ఇతర కట్టడాలను కూల్చి 2లో...



# నేతన్నకు రుణ విముక్తి ఎప్పుడో..?



ఏడాది గడుస్తున్నా ఎదురుచూపులే

మాఫీ నిధులపై ఆశగా ఎదురుచూస్తున్న నేత కార్మికులు

జీవో జారీ అయి ఆరు నెలలు

జాడలేని నిధుల జమ

బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న లబ్ధిదారులు

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : చేనేత కార్మికులు ప్రభుత్వ హామీపై ఆధారపడి, వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తారని మార్చి 9, 2025న జీవో ఆర్టి నం. 56 ద్వారా ప్రకటించినప్పటికీ, ఆరు నెలలు గడిచినా ఏ ఒక్క కార్మికుని ఖాతాలో రుణమాఫీ నిధులు జమ కాలేదు. ఫలితంగా నేతకార్మికులు బ్యాంకుల ఒత్తిళ్లతో, వడ్డీ పెరుగుదలతో, ఆర్థిక ఒత్తిడితో తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు.జీఓ జారీ జారీ నెలలు గడిచిపోతున్న నిధుల విడుదల ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు. నేటికీ ఏ ఒక్క నేత కార్మికునికి రుణ మాఫీ నిధులు జమకు నోచుకోక పోతుం డడంతో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించా లంటూ బ్యాంకుల నుంచి తరచూ తీవ్ర ఒత్తిళ్లు ఎదురవు తున్నాయి. ఇదిలా ఉండగా గత సంవత్సరం నిర్వహించిన చేనేత జాతీ య దినోత్సవాన్ని పురస్కరించు కొని ప్రభు త్వం నేత కార్మికులకు రుణమాఫీ నిధులను మాఫీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది .

ఏడాది గడిచిపోతున్న రుణమాఫీ నిధులను మాఫీ మాఫీ చేస్తున్నట్లు జీవో విడుదలై ఆరు నెలలు గడిచిపోతున్న రుణమాఫీ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ప్రగతి కనిపించడం లేదు.

నెలలు గడిచిపోతున్న నేటికీ ఏ ఒక్క చేనేత కార్మికునికి ప్రభుత్వం

2వ పేజీలో...

# విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యం అవసరం

## ఐఏఎస్ అధికారి సురేంద్ర కుమార్




ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :

విద్యార్థుల్లో భావ వ్యక్తీకరణ నైపుణ్యం అవసరం, పోటీ తత్వం కలిగి ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా విద్యార్థులు ఎదగాలని ఐఏఎస్ అధికారి సురేంద్ర కుమార్ అన్నారు.సర్వజ్ఞ కళాశాలలో జిల్లా స్థాయిలో వకృత్వా వ్యాస రచన పోటీలు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి

మంగళాశాసనాలలో టి. ఆర్. ఎస్. ఎం.ఎ అనుబంధ పాఠశాలల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు.వకృత్వా వ్యాస రచన పోటీలలో విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభ పాట వాళ్లను ప్రదర్శించవచ్చని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఎటువంటి పోటీలు ఎంత దోహదపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్వజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్ ఆర్. ఎ. నాగేంద్ర కుమార్, టి ఆర్ ఎస్ ఎం ఎ జిల్లా ప్రెసిడెంట్ జి కాంతారావు , దేవ వాసుదేవరావు , దేవకి రూపా , తెలంగాణ నారాయణ స్కూల్ మేనేజ్మెంట్ చంద్రశేఖర్, డాక్టర్ చక్రి స్కూల్ మేనేజ్మెంట్ చక్ర ,గ్రామర్ స్కూల్ మేనేజ్మెంట్ ,ఆదర్శ స్కూల్ డైరెక్టర్ కిరణ్ ,బి కౌశిక్ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి సమస్త నిర్వాహకులు కృతజ..తలు తెలియజేశారు.

## కమిషనర్ గారు జర దేఖో...

(మొదటి పేజీ తరువాయి..)

నూతనంగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాలని ప్రయత్నిస్తున్నారు. డాక్యుమెంట్ నెంబర్ 3862/1981 తో రిజిస్టర్ కాబడిన దానిలో వెస్ట్ లో 4.5 మీటర్ల రోడ్ ఉంది. దానిని తదనంతర కాలంలో జరిగిన పలు రిజిస్ట్రేషన్లలో పబ్లిక్ రోడ్డును కలుపుకున్నారు. 3647/97 డాక్యుమెంట్ ఆర్ ఓ/వరంగల్ వద్ద రిజిస్ట్రేషన్ జరిగిన డాక్యుమెంట్ల ద్వారా ఆ మ్యానిపులేషన్ జరిగిందని డాక్యుమెంట్లను పరిశీలిస్తే అవగతమౌతుంది. నార్త్ సైడ్ నుండి ఉన్న 20 ఫీట్ల రోడ్ నుండి లోపలకు వెళ్లేందుకు 4.5 మీటర్ల రోడ్ ఉంది. దానిని చెరిపేసి ఆరోడ్డును కలిపేసుకున్నారు .తప్పుడు మార్గాలలో పబ్లిక్ రోడ్ ను ఆక్రమించుకుని ఆ నిజాన్ని దాచి పలు రిజిస్ట్రేషన్ల ద్వారా కొత్త డాక్యుమెంట్లు సృష్టించారు.

## నేతన్నకు రుణ విముక్తి ఎప్పుడో..?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రకటించిన రుణమాఫీ నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమకు నోచుకోలేదు.

**బ్యాంకుల ఒత్తిళ్లు..**

రుణమాఫీ ఆలస్యంతో బ్యాంకులు తరచూ వసూలు కోసం నోటీసులు, ఫోన్ కాల్స్ చేస్తున్నారు.వడ్డీ పెరుగుతున్న కారణంగా కొందరి అప్పులు రెట్టింపు అయ్యాయి. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోతుండడంతో లబ్ధిదారుల ఖాతాలు మొండి బకాయి ఖాతాలో నమోదు అవుతున్నాయి.

**నేతకార్మికుల ఆవేదన...**

ప్రభుత్వం మాఫీ చేస్తుందని ఆశ పెట్టాము. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఖాతాలో లేదు. ఇప్పుడు బ్యాంకులు వసూలు చేయాలని ఒత్తిడులు పెడుతున్నారు. కుటుంబాలు కష్టంలో ఉన్నాయని పలువురు నేత కార్మికులు వాపోతున్నారు.ఇక వృత్తిలో కొనసాగడం కష్టంగా మారిందని, అప్పుల భారం పెరిగి పిల్లల భవిష్యత్తుపై భయపడాల్సిన దుస్థితి నెలకొన్నది. పరిస్థితి ఇలానే మరి కొంతకాలం కొనసాగితే చేనేత వృత్తిని వదిలేసి వేరే ఉపాధి మార్గాలను వెతుక్కోవలసిన పరిస్థితులు క్షేత్ర స్థాయిలో కనిపిస్తున్నాయి.

**నిధుల విడుదల జాప్యంపై వృత్తి ప్రభావం..**

రుణమాఫీ నిధులు ఆలస్యంతో చేనేత రంగానికి నష్టం. కొత్త తరాలు చేనేత వృత్తిలోకి రావడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు.అనేక కుటుంబాలు ఆర్థిక ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్నాయి.నేతకార్మికులు ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఆధారపడి, అప్పులు నిలిపి పెట్టారు. ఆరు నెలల తర్వాత కూడా నిధులు లభించకపోవడంతో ఆర్థిక భారంతో, కుటుంబ సమస్యలతో, వృత్తి వదిలే పరిస్థితిలో ఉన్నారు. సమస్య తక్షణ పరిష్కారం కాకపోతే చేనేత రంగం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, కొత్త తరం చేనేతలో కొనసాగడంపై దీర్ఘకాల ప్రభావం పడే అవకాశం ఉంది.

# వన ప్రేమికుడు పూనెం నాగరాజు

### కర్తవ్య నిర్వహణలో నిబద్ధత

### బాధ్యతల పట్ల అంకుటిత దీక్ష

### అడవికి ప్రాణం పోసిన ఉద్యోగి

### వనాలుగా మారి అడవుల్లో కలిసిన ప్లాంటేషన్



అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్7

అటవీ శాఖలో ఉద్యోగం అంటే కత్తిమీద సాములా ఉన్న పరిస్థితులలో ప్రకృతినే ప్రాణంగా భావించి ఉద్యోగ బాధ్యత తో గత పదిహేను సంవత్సరాలుగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విధులను నిర్వర్తిస్తూ అడవిని రక్షి స్తూ,కొత్త వనాలను, కృత్రిమంగా కొత్త అడవులను సృష్టిస్తూ పలు అవార్డులను అందుకున్న వన ప్రేమికుడు పూనెం నాగరాజు గిరిజన గ్రామంలో,పచ్చని అడవి మధ్య పుట్టిన పూనెం నాగరాజుకు చిన్నప్పటి నుండి ప్రకృతి అంటే ప్రేమ ఎక్కువ.చిన్నప్పటి నుండి విద్యారంగంలో రాణిస్తూ బోటనీ లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు.ఈ క్రమంలో 2010 వ సంవత్సరంలో తన 24 వ ఏట అటవీ శాఖలో వచ్చిన ఉద్యోగవకాశాల్లో మొదటి ప్రయత్నంలోనే మూడు ఉద్యోగాలను సాధించాడు ఈ క్రమంలో ఫారెస్టు బీట్ ఆఫీసర్ గా ఖమ్మం, పాల్వంచ, రేంజ్ లలో, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా భద్రాచలం రేంజ్ లో ఎంపిక అయ్యాడు. 2010 వ సంవత్సరంలో భద్రాచలం రేంజి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధుల్లో చేరాడు.ఆ రోజు నుండి ఈ రోజు వరకు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలోనే విధులు నిర్వర్తిస్తూ అటవీ భూములను వందల హెక్టార్ లలో అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ తన కర్తవ్యాన్ని అంకుటిత దీక్ష తో నిర్వహిస్తున్నాడు.తన 15 ఏళ్ల సర్వీస్ లో ఎన్నో ఆటుపోట్లను, ఎన్నో ఒడిదొడుకులు, రాజకీయ ఒత్తిడులు, స్వార్థ పూరిత కుట్రలకు గురిచేసినా పట్టువదలని సంకల్పంతో అడవిని అన్యాక్రాంతం కాకుండా ,అన్యాక్రాంతం అయిన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని నూతనంగా ప్లాంటేషన్ చేపించి అడవులను సృష్టించి,పలువురి మెప్పు పొందాడు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోను మొక్కవోని ధైర్యంతో ఎన్ని కష్టాలు,బెదిరింపులు వచ్చినా తట్టుకొని తన బాధ్యతలను నిర్వర్తించావాడు.తను అటవీ శాఖలో విధుల్లో చేరిన దగ్గరనుండి ఉన్నత అధికారుల నియమ నిబంధనలను తూ చా తప్పకుండా పాటిస్తూ గడచిన పదిహేను సంవత్సరాలుగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు..వీరి 15 సంవత్సరాల సర్వీసు కాలంలో కర్తవ్య నిర్వహణ లో ఎన్ని కష్టాలొచ్చినా, నష్టాలు వచ్చినా వందల హెక్టార్ల



అటవీభూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడి నూతనంగా ప్లాంటేషన్ చేపించారంటే ఉద్యోగం పట్ల వీరికి ఉన్న బాధ్యత, చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు.కరోనా లాంటి కష్టకాలంలో కూడా ఎన్ని అనారోగ్య సమస్యలు ఎదురైనా నిరంతరం శ్రమించాడు.ఇప్పటివరకు నాగరాజు నిర్వర్తించిచిన విధులకు గాను,చేసిన సేవలకు గాను,నూతన ప్లాంటేషన్ కు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా,జిల్లా ఫారెస్ట్ అధికారి చేతుల మీదుగా డివిజన్ అటవీ అధికారుల చేతుల మీదుగా తను నిర్వర్తించిన విధులకు,బాధ్యతకు ఉత్తమ ఉద్యోగి గా అవార్డులు ప్రశంసా పత్రాలు పొందినాడు.ఇటీవల స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కూడా విధుల్లో తను కనపరిచిన ప్రతిభకు గాను ఉత్తమ ఉద్యోగి గా ప్రశంసాపత్రం లభించింది.అటవీ శాఖలో ఉద్యోగం అంటేనే ప్రకృతి ఒడిలో సవాళ్లతో కూడుకున్నది. తను అడవులను రక్షించడానికి వన్యప్రాణులను కాపాడటానికి అక్రమ మైనింగ్ చెట్ల నరికివేత వంటి వాటిని అరికట్టడానికి నిరంతరం కృషి చేసాడు.పోడు భూముల వివాదాలు ఉన్న ప్రాంతాల దాడులు వారి జీవితంలో కొన్ని సవాళ్లు అయితే గ్రీన్ వారియర్ అని పిలవబడే ఈ నాగరాజు అటవీ సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తూనే నిరంతరాయంగా పనిచేస్తూ తన వృత్తిని నిర్వహి స్తున్నాడు. అడవులలో సుదూర ప్రయాణం గుట్టలు ఎక్కటం వంటి శారీరక శ్రమతో కూడిన పనులు నిర్వ ర్తించడం సంరక్షణకు అవసరమైన వనరులు లేకపోవడం తక్కువ సౌకర్యాలతో ఎక్కువ పనిచేయటం ఇతని నైజం.తన ఉద్యోగాన్ని బాధ్యతలను దైవంగా భావించి ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్న ఈ వన నాగరాజుకి సరైన ప్రోత్సాహంతో ప్రమోషన్ ఇస్తే మరింత రెట్టింపు ఉత్సాహంతో అటవీ సంరక్షణ బాధ్యతలు నిర్వర్తించే అవకాశం ఉంటుందని ప్రకృతి ప్రేమికుల మనసులో మాట.వివిధ శాఖల్లో చిన్నపాటి ఉత్తమ ప్రతిభ చూపినందుకే ప్రోత్సాహకంగా ప్రమోషన్ లు లభిస్తాయి.కానీ ఈ వన ప్రేమికుడిని ఉన్నతాధికారులు ఎప్పుడు కరుణిస్తారో వేచి చూడాలి మరి.

# నిర్లక్ష్యం నీడలో మేడారం భక్తులు,,,?

కోట్లువెచ్చించిన భక్తులకు తప్పని పాట్లు,,
కిక్కిరిసినజనంతో మేడారం,,
అసౌకర్యాలతో భక్తులు అవ స్థలు,,
ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనె విధంగా పారిశుద్యం,,
తాగునీరులేక బయటనుంచి తెచ్చుకునె,,
ఏ రోడ్డుచూసినా వాహనాలతో కిటకిటలాడెను,,





**మేడారం ప్రభాతవార్త 07)** ఆసియాఖండంలోనె రెండొకుంభమేళగ మేడారం విలసిల్లుతున్నది, గిరిజనసంస్కృతికి, సంప్రదాయలకు అద్దం పదుతుంది. జాతరకు రెండుకోట్ల మందిభక్తులు వస్తున్నారు. ప్రతీరోజు వేలల్లొ వస్తున్నారు భక్తులకు సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం చూపుతున్నారు ఈక్రమంలో భక్తులతో మేడారం కిక్కిరిసి పోయింది ,మహాజాతర సమీ పిస్తుంది, ముందుగానే మొక్కులను సమర్పించుకుంటున్నారు ఆదివారం అయినందున చత్తీష్ గడ్,మహారాష్ట్ర మదాయప్రదేష్, ఒరిస్సా, ఆంధ్రా ప్రాంతం, పొరుగురాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు, వైస్ చాన్సలర్లు, ప్రముఖులు, పెద్ద ఎత్తున వాహనాలలో మేడారానికి తరలివచ్చారు. జంపన్న వాగు నీటిప్రవాహంతో ప్రవహిస్తుంది. స్నానాలకు అనుకూలంగా ఉంది. పిల్లలు, మహిళలు, మగవాల్లు నల్లాలకిందనె కాకుండా, వాగులోదిగి తల స్నానాలు చేశారు. నూతనవస్త్రాలు ధరించి వాగునుంచి గద్దెలకు చేరు కున్నారు. కొబ్బరి పసుపు,,కుకుమలు,,సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు లకు మొక్కులు సమర్పించుటకు నిలువెత్తు బంగారం (బెల్లాన్ని) తులాబారంలో తూగిన తలపై పెట్టుకుని మేకలతో గద్దెలను చేరుకున్నారు. దేవతలకు మొక్కలను గద్దెలపై ఉంచిసమర్పించారు. అనంతరం సమ్మక్క సారలమ్మలకు హుండీల్లొ కానుకలతో పాటు బంగారు, వెండి వస్తువులను సమర్పించారు. భక్తులరద్దీ పెరిగడంతో అర్చీగేటునుంచి కిక్కిరిసిపోయారు. పోలీసుల బందోభస్తు తోక్యూలైన్లలో గద్దెలను చేరుకున్నారు ఉదయం 7,30 ,నుంచి 10 గంగలదాక రద్దీపెరిగినందున ఇబ్బందులు పడ్డారు. ..అసౌకర్యాలతో అవస్థలు,,!!!!!!!!!!భక్తులకు సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. తాగునీరు ఏర్పాట్లు చేయలేదు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. బయటనుంచి ప్లాస్టిక్ క్యాన్లలొ తెచ్చుకున్నారు. పారిశుద్యాన్ని పట్టించుకునే నాదుడెలేకపోలేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడె అనెచందంగా మారింది. చెత్తా, చెదారంతో జాతర ప్రాంతం కుదుకుని ఉంది. జంపన్నవాగు వద్దనైతె చెప్పలేనంత చెత్తా చెదారం ఉంది. వర్షానికి తడిసి దుర్వాసన వస్తుండగా భక్తులు భరించవలసి వచ్చింది. పారిశుద్యపనులు చేపట్టెందుకు జిల్లానుంచి అధికారులు ఎప్పుడొకసారి మొక్కుబడిగా చూసివెల్తున్నారనె ఆరోపనలు వస్తున్నాయి లక్షలాదిరూపాయలను ప్రభుత్వం ఈపనులకు వెచ్చింపుతుంది తు తు మంత్రంగా పనులుచేసి చేతులు దులుపుకుంటున్నారని భక్తులు అంటున్నారు.

## మేడారంలో జనగామ యువకుడి మృతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాకేంద్రానికిచెందిన ఒ యువకుడు ములుగు జిల్లా మేడారం జంపన్నవాగులో గల్లంతై మృతిచెందిన సంఘటన ఆదివారం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి....ములుగు జిల్లా మేడారం జంపన్నవాగులో ఆదివారం మధ్యాహ్నం స్నానానికి వెళ్ళిన జనగామ పట్టణం కురుమవాడకు చెందిన యువకుడు జంపన్న వాగులో స్నానానికి వెళ్లి గల్లంతు కాగా స్నేహితులు ఈవిషయమై పోలీసులకు సమాచారం అందించారు. ఈసంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది గల్లంతైన మనీశ్ కోసం గాలింపు చేపట్టారు. కాగా, కొన్ని గంటల తర్వాత గాలిస్తున్న బృందానికి మనీశ్ మృతదేహం లభ్యమైంది. ఘటనాస్థలానికి తహశీల్దార్ సురేష్ బాబు, పస్రా సీఐ దయాకర్, ఎస్ఐలు శ్రీకాంత్‌రెడ్డి, మధుకర్ చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జంపన్నవాగులో యువకుడు గల్లంతు,,!!

**మేడారందర్శనానికివచ్చివాగు లొ స్నానానికెల్లి గల్లంతు**

**,స్నేహితులద్వార పోలీసులకు తెలవగా వాగులో గాలింపు,,**

**గజ ఈతగాల్లు, నాటుపడవ తొ గాలింపు,,**

**తహశీల్దార్ , ,,ఎస్సై, పరశీలన**

*మేడారం ప్రభాతవార్త 07*

మేడారం సమీపంలో ప్రవహిస్తున్న జంపన్నవాగులో యువకుడు గల్లంతు అయిన సంఘటన ఆదివారం కలకలం రేపింది భక్తులు, స్నేహితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు వేలసంఖ్యలో తరలివచ్చారు. ఈక్రమంలో జనగాంకు చెందిన భక్తులు కూడమేడారం వచ్చారు. కానుగంటి మునీష్ తనస్నేహితులతో కలసి దేవతల దర్శనానికి ముందుగా జంపన్నవాగులో స్నానానికని వెల్లారు వాగుబాగా ప్రవహంతొ పోతుంది. ఈక్రమంలో మనీష్ తొ పాటుస్నేహితులు వాగులో స్నానాలు చేసి ఒడ్డుకు వచ్చారు. కానిమునీష్ రాకుండా లోతుకు వెల్లాడు వరదపొరిగిమునిగి గల్లంతు అయ్యాడు. స్నేహితులు పోలీసులకు సమాచారం తెలిపారు. వాగులో గజ ఈతగాల్లు పడవ తొ గాలింపు,,వాగులో గల్లంతయిన యువకుడికోసం గత ఈతగాల్లను పోలీసులు వాగులోకి దింపారు. నాటుపడవద్వార ఎనిమిది మంది వాగులో గాలించసాగారు బిడ్జిసమీపం నుంచి పర్ణాంగుదూరం దాకగాలించగా ఆచూకి లబించలేదు ఈతగాల్లుకూడ బాగాకృషిచేసినప్పటికి యువకుని ఆచూకి దొరకలేదు.తహశీల్దార్,,ఎస్సై పరశీల!!!!!!!!!!ఈవిషయం తెలసి తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అధికారులు వాగువద్ద పరశీలించారు. భద్రతా ఏర్పాట్లను పరశీలించారు. బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జంపన్నవాగు వెంబటి భద్రతా చర్యలు చేపట్టారు. ఇలాంటిసంఘటన ఈ ఏడాదిలొ జరగడం ఇదేప్రథమంగా ఉన్నట్లుంది. పోలీసు సిబ్బంది, రెవిన్యుసిబ్బంది అధికారుల వెంబటి వాగువద్దనె సేవలందిస్తు ఉన్నారు. కన్నీటిపర్యంతమైన స్నేహి తులు,,!!!!!!!!!!జంపన్నవాగులొ తమస్నేహితుడు కానుగంటి మునేష్



మునిగి గల్లంతు కావడంతొ కన్నీటీపర్యంత మయ్యారు. ఈవిషయాన్ని కుటుంబసబ్యులకు తెలిపారు. తమస్నేహిదు వాగులో కొట్టుకుపోవడాన్ని జీర్ణించుకోలేక పోయారు. బాగాస్నేహబావంతొ ఉండేదని రోదించసాగారు. ఏది ఏమైనప్పటికి ప్రారంబంలోనె వాగు ఒక యువకుడిని గల్లంతుచేయడం జిల్లాలోనె ఈసంఘటన కలకలంరేపింది.






## 108 లో ప్రసవం తల్లి బిడ్డ క్షేమం

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త*

పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళలకు 108 సిబ్బంది పురుడు పోసిన ఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే



మండలంలోని పెద్ద తండాకు చెందిన సునావత్ యాకమ్మ నిండు గర్భిణి కాగా ఆదివారం ఉదయం సమయంలో యాకమ్మకు ఒక్కసారిగా పురిటినొప్పులు అధికమవడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు సిబ్బంది ఇంటికి చేరుకునే సమయానికి పురిటి నొప్పులు తీవ్రమవడంతో ఆంబులెన్స్ లోనే ప్రసవించింది పండంటి ఆడ పిల్లకు జన్మించింది అనంతరం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు ఆపద సమయంలో ఆదుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈ యన్ టి ప్రభాకర్, పైలెట్ వెంకన్నకు వారి కుటుంబ సభ్యులు తండావాసులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు

## గడ్డి మందు సేవించి యువతి మృతి

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 7,ప్రభాతవా*

క్షణికావేశంలో యువతి గడ్డి మందు సేవించి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన సంగెం యాకన్న మొదటి భార్య కుమార్తె సంగెం రచన 18 శనివారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఎవరూ లేని సమయం చూసి గడ్డి మందు సేవించగా స్థానికులు గమనించి చికిత్స కోసం జిల్లాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు పరిస్థితి విషమించడంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు చిన్న వయసులో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## బైక్ మీది నుండి పడి వ్యక్తి మృతి : ఎస్సై రమేష్‌బాబు

*నెల్లికుదురు,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త*

ద్వీచక్ర వాహనం బైక్ అదుపుతప్పి,బైక్ మీది నుండి పడి వ్యక్తి మృతిచెందినట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.ఆదివారం ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...కోమటిపల్లి గ్రామానికి చెందిన మృతుడు ఆరెందుల సత్యనారాయణ (66) వృత్తి వడ్రంగి,దాట్ల గ్రామానికి చెందిన తన



బంధువు సంవత్సరికమునకు వెళ్ళి తిరుగు ప్రయాణంలో అతివేగంతో ఇంటికి వస్తున్న క్రమంలో అదుపుతప్పి నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లి బైక్‌పైనుండి కిందపడటంతో తీవ్రగాయాలు కాగా, సంఘటనను చూసినవారు 108కు సమాచారం అందివ్వడంతో అస్పత్రికి తరలించి అస్పత్రిలో చికిత్స పొందుతు మృతి చెందినట్లు తెలిపారు.మృతుని కుమారుడు ఆరెందుల ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమదు చేసుకున్నట్లు తెలిపారు.




# అంబేద్కర్ కాలనీలో నూతన బోర్ మోటర్ ఏర్పాటు

**-చీమల రాజుకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు**

కాటారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాటారం మండలకేంద్రంలోని గారేపల్లి అంబేద్కర్ కాలనీలో బోర్ మోటర్ చెడిపోవడంతో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు దృష్టికి తీసుకువెళ్లారు. వెనువెంటనే స్పందించిన చీమల రాజు సుమారు రూ.20వేల వ్యయంతో నూతన మోటారును ఏర్పాటు చేయించి త్రాగునీటి సరఫరాను అందుబాటులోకి తీసుకు వచ్చారు. దీంతో చీమల రాజుకు అంబేద్కర్ కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, భూ-భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, మంత్రి నరేష్, మంత్రి ప్రభాకర్, కాలనీ మహిళలు, పాల్గొన్నారు.



# విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకే అనేక కార్యక్రమాలు

**-కాళేశ్వరం గ్రామం కవులకు కాణాచిగా నిలువాలనే ఆకాంక్ష**

**-జడ్పీహెచ్ఎస్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దొనికెల రాజేందర్**

**-కాళేశ్వరం జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా బాలకవి సమ్మేళనం**

కాళేశ్వరం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల జడ్పీహెచ్ఎస్‌లో బాలకవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ భాషా దినోత్సవం (కాళోజీ జయంతి) పురస్క రించుకొని జడ్పీహెచ్ఎస్ కాళేశ్వరం పాఠశాలలో బాలకవి సమ్మేళనం కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ కాళేశ్వరం, మహదేవపూర్ పాఠశాల బాలబాలికలు కవితా




పఠనం చేశారు. కాళేశ్వరం గ్రామ నివాసులు, కవి సోదరులు మాడుగుల భాస్కర శర్మ, నారాయణమూర్తి, శ్రీనివాస శర్మ, రామగుండం రామ్మూర్తి, జడ్పీహెచ్ఎస్ మహదేవపూర్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మడక మధు, తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దొనికెల రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన 'కవి సమ్మేళనం'లో 20 మంది బాల కవులతో పాటు 20 మంది కాళేశ్వరం, పాఖాల కవులు పాల్గొని తెలుగుభాష, తెలంగాణ నుడికారం, పలుకు బడుల సోయగం గురించి, కాళోజీ ఔన్నత్యాన్ని గురించి కవితలతో అక్షరాంజలి సమర్పించారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీధర్, శ్యామ్, బండారి రాజ్ కుమార్‌లతో పాటు తండా హరీష్ గౌడ్, రహీమొద్దీన్, గన్నోజు ప్రసాద్, చిట్ల ప్రేమ్ కుమార్, పుచ్చ కుమారస్వామి, కాయ్యడ శ్రీనివాస్ కవులు అధిక సంఖ్యలో పాల్గొని నేటి బాల కవులకు దిశానిర్దేశం చేశారు. బాల కవులు విద్య, అక్షయ, జ్యోతిక, తన్మయి, తరుణ, సంయుక్త ఉత్తమ ప్రదర్శనతో సభను రంజింపచేసారు.

-ఈసందర్భంగా అధ్యక్షులు దొనికెల రాజేందర్ మాట్లాడుతూ..కాళేశ్వరం పాఠశాలలోని విద్యార్థులు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో పాఠశాలలో వివిధరకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, అకాడమిక్ పరంగా గత సంవత్సరం పాఠశాల నుండి వివిధ పోటీ పరీక్షల్లో రాష్ట్రస్థాయి వరకు పంపగలిగామని, ఈ మధ్యకాలంలోనే రెండు అంశాలలో వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లోకి 13 మంది విద్యార్థులను నమోదు చేయించ గలిగామని, ఇదే వరుసలో కాళేశ్వరం గ్రామం కవులకు కాణాచిగా నిలువాలని ఆశిస్తూ ఆ ప్రయత్నంలోనే తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మందస్తుగా కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమ



నిర్వహణకు గాను ఆర్థికంగా సహకారం అందించి, ఇందులో పాల్గొని సభను విజయవంతం చేసిన మాడుగుల భాస్కరశర్మ, వారి సోదరులు, రామగుండం రామ్మూర్తిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిథులు మాడుగుల సోదరులు మాట్లాడుతూ..మేం చదువుకున్న పాఠశాలలోనే ఇంత గొప్ప కవి సమ్మేళనం జరగడం 20 ఏండ్ల కల నెరవేరినట్టయిందని ఇకముందు పాఠశాలలో జరుగబోయే సాహిత్య కార్యక్రమాలు అన్నింటికీ మా సహకారం ఉంటుందని తెలియజేశారు.

# పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షం కారాదు

**జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్షను ప్రతిఘటించాలే**

**సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు**

**దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్‌రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**




ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జర్నలిస్టు సంఘాలు అధికార పదవుల కోసం పాలక పక్షాలకు అమ్ముడుపోతున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల పక్షాన ఉండాలే తప్ప పాలక పక్షం ఉండరాదని అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతుందని, ఈ వైఖరిని జర్నలిస్టులు సమిష్టిగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని, సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా జాప్యం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులకు అన్యాయం చేశాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ఏం ఒరిగిందో, ఏం మేలు చేశారో పాలకులు, ఆ రెండు జర్నలిస్టు సంఘాలు చెప్పాలని అన్నారు. ఇండ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయమే ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతుందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందనిఅన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, అందుకే నేడు రాష్ట్రవ్యాప్తంగా ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున తమ సంఘంలో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభలకు సిద్ధమవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలుమారి గోపాల్, పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టు ఎండి సాదిక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్, కార్యదర్శి బొట్ల స్వామిదాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పర్కాల సమ్మయ్య గౌడ్, అడ్ హక్ కమిటీ కన్వీనర్ రంజిత్, కోకన్వీనర్ మురళీ తదితరులు పాల్గొని మాట్లాడారు.

**-భూపాలపల్లి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక..**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా తృతీయ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడుగా బండారి రాజు(హెచ్ ఎంటీవీ), ఉపాధ్యక్షులుగా కటకం రాజు(ఆంధ్రప్రభ), నాగుల సంతోష్(విజయక్రాంతి), తోట చంద్రశేఖర్(విజన్ ఆంధ్ర), కార్యదర్శి మార్క మురళీకృష్ణ(మెట్రో ఈవెనింగ్), సహాయ కార్యదర్శి పిల్లి రాయలింగు(సీ2 తెలంగాణ), బాసాని రాజబాబు(ఐన్యూస్), కోశాధికారి గుర్రపు రాజేందర్(మనం), కార్యవర్గ సభ్యులు మైదం మహేష్, వంగల దేవేంద్ర చారి, సదాశివ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గైని రమేష్ కుమార్(వార్త), పెండ్యాల రంజిత్ కుమార్(వీ6), నేషనల్ కౌన్సిల్ సభ్యులు పర్కాల సమ్మయ్య గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## ఎస్సీ ఉప కులాల ఆధ్వర్యంలో కృతజ్ఞత సన్మాన సభ

కాటారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



ఎస్సీ ఉప కులాల ఆధ్వర్యంలో ఈనెల 10న బుధవారం గిరిజన భవన్ బండారుపల్లి ములుగు జిల్లాలో జరిగే సన్మాన కార్యక్రమ కరపత్రాలను కాటారం మండలకేంద్రంలో చిందు హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కృతజ్ఞత సన్మాన సభ కన్వీనర్ గడ్డం వెంకటేశ్వర్లు, కో-కన్వీనర్ గడ్డం రమేష్ చంద్ర, గడ్డం పున్నంచందర్, చిందు హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం తిరుపతి, సిహెచ్‌పిఎస్ జిల్లా యక్షగాణ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం నీలకంఠం, జిల్లా నాయకులు గడ్డం సంజీవ్, గడ్డం కేదారి, గడ్డం ప్రభాకర్, గడ్డం లక్ష్మయ్య, గడ్డం కర్నాకర్, గడ్డం శ్రీనివాస్, ఉపకులాల బేడ బుడిగ జంగం నాయకులు టేకం రాజయ్య, పర్వతాలు, రమ, రవళి, డెక్కలి సంఘం జిల్లా అధ్యక్షులు కర్నెకంటి గోపాల్, పాల్గొన్నారు.

## నిమ్మగూడెం భూముల విషయంలో కాంగ్రెస్‌పై నిరాధరమైన ఆరోపణలు మానుకోవాలి

### -యూత్ కాంగ్రెస్ నాయకులు కండెల వినయ్

మహాముత్తారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నిమ్మగూడెం గ్రామంలోని మోకాపై ఉన్న రైతుల భూముల విషయంపై కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కండెల వినయ్ పత్రికా ముఖంగా మాట్లాడారు. వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్‌పై అసత్య ప్రచారం చేయడం సరికాదని, గత పాలకుల వలన దొరలకు పట్టాలైన అనే విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. మంత్రి, కలెక్టర్ సమక్షంలో రైతుల పట్టా విషయంపై త్వరగా పూర్తిచేసి పట్టాలు అందించే బాధ్యత నాది అని భరోసా ఇస్తూ ఎవరు అధైర్య పడవద్దు అని ధీమాగా ఉండాలన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఇకపై కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేయవద్దని వారికి హెచ్చరిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యూత్, మహిళా నాయకురాళ్లు, యూత్ నాయకులు కండెల వినయ్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దూలం రావనిలా, కండేల సమ్మక్క, చీడం గౌరక్క, గౌరవేణి శ్రీను, ప్రతాప్, నరేష్, సడవలి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణంతో ద్వారా బంధనం చేసిన అర్చకులు

### -నేడు యధావిధిగా అర్జిత సేవలు ప్రారంభం

కాళేశ్వరం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఖగ్రాస సంపూర్ణ చంద్రగ్రహణం, సందర్భంగా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫనీంద్రశర్మ, దేవస్థాన సిబ్బందితో కలిసి మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం చేశారు. నేడు ఉదయం యధావిధిగా సంప్రోక్షణ(శుద్ధి) కార్యక్రమం అనంతరం అర్జిత సేవలు పున:ప్రారంభం అవుతాయని, ఉదయం 7:30గంటల నుండి స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, చేసుకోవచ్చని ఉప ప్రధాన అర్చకులు తెలిపారు. అర్చకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జ్‌గా కందుగుల రాజన్న

మహాముత్తారం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం ఇంచార్జ్‌గా కందుగుల రాజన్న నియామకం అయ్యారు. జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ ఆదేశాల మేరకు కాటారం మండలంకు చెందిన కందుగుల రాజన్నను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నియోజకవర్గం ఇంచార్జ్‌గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. నూతనంగా నియమితులైన నియోజకవర్గం ఇంచార్జ్ కందుగుల రాజన్నకి నియోజకవర్గం కేంద్రం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాల మహానాడు కమ్యూనిటీ హాల్ యందు రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బాణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా నియోజకవర్గం ఇంచార్జ్‌గా నియామకమైన కందుగుల రాజన్న మాట్లాడుతూ..ఈ నెల 8న నిర్వహించే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని సూచించారు. త్వరలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గం, డివిజన్, మండలాలను ఏర్పాటు చేయాలనీ ఆదేశించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు అప్పాల పోచమల్లయ్య, టీం అధ్యక్షులు నూకల శంకర్, మండల అధ్యక్షులు జంజర్ల రాజు, ఎరుకల ప్రవీణ్, బండి రాజయ్య, కొవ్వూరి రాజలింగు, కొవ్వూరి వేణు ప్రసాద్, పసుల పోచయ్య, బొడ్డేల్లా రవి, ఆర్ల జ్ఞాని, దీకొండ లక్ష్మణ్, ఆర్ల సందీప్, నాయకులు పాల్గొనడం జరిగింది.

## కుల మతాలకు అతీతంగా శాంతి ర్యాలీ

### -పాల్గొన్న ముస్లిం మత పెద్దలు

మహదేవపూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రంలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి, మానవత శాంతి దూత అయినటువంటి దైవ ప్రవక్త, మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టినరోజును పురస్కరించుకొని కుల మతాలకు అతీతంగా మండల కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కటకం అశోక్, కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షులు అస్రార్ ఖురేషి , కుంభం పద్మ, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు

చిన్నగూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:



మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు గుంటోజు శరత్‌చారి, వెల్ది వినోద్‌కుమార్‌లు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలుగా ఎంపికైయ్యారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపుతూ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ క్రీడా రంగంలో అనేక ప్రతిభా వంతులను తీర్చిదిద్దడంలో ఎనలేని కృషిచేశారని అధికారులు అభినందించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జయ్యారం గ్రామ పేరును జిల్లాస్థాయిలో నిలుపడం గ్రామానికే గర్వకారణమని గ్రామస్థులు ప్రశంసలతో ముంచెత్తారు.

## నేడు ప్రజావాణి రద్దు

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేడు రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయి అధికారులందరూ రైతులకు యూరియా పంపిణీలో భాగంగా క్షేత్రస్థాయిలో నిమగ్నమైనందున ప్రజావాణి నిర్వహించడం లేదని ప్రజలు గమనించి ధరఖాస్తులతో కలెక్టరేట్‌కు రావోద్దని సూచించారు.

## ఖజానాకు కన్నం వేద్దాం.. కలిసిరండి...

### - దళారులకు బంపర్ ఆఫర్ ఇస్తున్న భూసేకరణ అధికారులు

### - మణుగూరు ఓసీ విస్తరణలో భూనిర్వాసితుల పరిహారాన్ని కాజేసేందుకు వ్యూహం

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్07 :

ప్రభుత్వ ఖజానాను భద్రంగా కాపాడాల్సిన ప్రధాన బాధ్యత కలిగిన ఉన్నతాధికారి ఒకరు కిందిస్థాయి సిబ్బందితో కుమ్మక్కై ఖజానాకు కన్నం వేసేందుకు భారీప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో మణుగూరుఓసీ విస్తరణ కోసం చేపట్టనున్న భూసేకరణకు సంబంధించి విడుదల కాబోతున్న నిధులను పక్కా ప్రణాళికతో నిర్వాసితుల నోట్లో మట్టికొట్టి ఖజానా ఖాళీ చేసేందుకు భూసేకరణ అధికారులుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వ్యవస్థ గ్రామాలవారీగా దళారులను ఏర్పాటుచేసుకొని తప్పుడు పేర్లతో నిర్వాసితుల పరిహారాన్ని కాజేసేందుకు వ్యూహం పన్నుతున్నారు. ఇందుకుగాను వారు ఏర్పాటుచేసుకున్న దళారీ వ్యవస్థకు భారీ ఆఫర్లు ఇచ్చేస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో ఇంతకు మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో పరిహారం భారీగా పెరగడంతో అధికారులు ఆశలు కూడా అంతకు రెండింతలై పెద్దఎత్తున కోట్లు కొల్లగొట్టేందుకు సిద్ధమయ్యారు. మణుగూరుఓసీ ప్రారంభంలో రూ.2.7లక్షలు మాత్రమే ఎకరా పట్టా భూమికి పరిహారం చెల్లించగా.. తాజాగా ఇదే ఓసీ విస్తరణ కోసం దశలవారీగా జరిగిన పెసా గ్రామసభలు, రైతుల అభిప్రాయాలు, డిమాండ్ల మేరకు పరిహారాన్ని రూ.22.50లక్షలు ఎకరాకు చెల్లించేవిధంగా ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీనితో పాటు ఆర్అండ్ఆర్ పథకంలో భాగంగా రూ.5.5లక్షలు చెల్లించేందుకు సింగరేణి సంస్థ నిధులు మంజూరుచేసింది. ఈ నేపథ్యంలో పట్టాదారుల సంఖ్యను యదావిధిగా ఉంచి అనుభవదార్లుగా ఒక్కో ఎకరాను 10 నుంచి 12 మంది అనుభవిస్తున్నట్లుగా నఖిలీ పత్రాలు సృషించి నిర్వాసితుల సంఖ్యను భారీగా పెంచేందుకు భూసేకరణ అధికారులే కొత్తమార్గాలు వేసి దళారులతో రైతుల భూములను ముక్కలు, చెక్కలుగా చేసి ఆర్అండ్ఆర్ పథకం పరిధిని ఊహించని రీతిలో పెరిగే విధంగా రికార్డులు తయారుచేస్తున్నారు. ప్రాధమిక అంచనాలను మించి పరిహారం కోట్ల రూపాయలు దాటేవిధంగా జరుగుతున్న తంతులో నఖిలీ పత్రాల తయారీకి దళారులు రోజూవారీగా లక్షలు కూడబెట్టుకుంటుండగా వాటిని ఆమోదిస్తున్నామంటూ సంబంధిత భూసేకరణ ఉన్నతాధికారి, సర్వేసిబ్బంది ఒక్కో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లింపునకు గాను ముందస్తుగానే భారీఎత్తున ముడుపులు అందుకుంటున్నారు. 813ఎకరాల భూసేకరణ జరగాల్సి ఉండగా 145ఎకరాల అటవీభూమి మినహాయిస్తే మిగిలిన భూమిలో ప్రభుత్వ ఆక్రమణ, పట్టాభూములకు రెండు రూపాల్లో పరిహారం చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వ భూమి ఆక్రమితదారుల సంఖ్యను కూడా మరింతగా పెంచేందుకు రెవెన్యూ సిబ్బందితో భారీఎత్తున చీకటి ఒప్పందాలు జరుగుతున్నాయి. మణుగూరుఓసీ విస్తరణ కోసం జరుగుతున్న భూసేకరణను సింగరేణి సంస్థ రూ.464కోట్ల మేర అన్నిరకాల పరిహారాలు, ప్రత్యామ్నాయ విధానాలకు కేటాయించడం జరిగింది. ఇందులో ఇప్పటికే సుమారు రూ.100కోట్ల మేర జాబితాలో లేని వ్యక్తులను నిర్వాసితులుగా చూపించి ఆర్అండ్ఆర్, పరిహారం పేరుతో దోచుకునేందుకు దళారులతో కలిసి ప్రధాన అధికారి పక్కా రికార్డులు తయారుచేసే పనిలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మణుగూరుఓసీ ప్రారంభం నుంచి భూసేకరణ పేరుతో స్థానిక రైతుల నుంచి భూములు సేకరించే ప్రక్రియలో నిఖార్సైన నిర్వాసితుల నోళ్లు కొట్టి ఖాజేసిన డబ్బుకు ఇప్పటివరకు లెక్కతేలని డబ్బు రూ.25కోట్లకు పైనే ఉండగా.. తాజాగా పెరిగిన పరిహారంతో ఈ దోపిడీ రూ.100కోట్ల మార్కును దాటే అవకాశముందని రైతులు ఆరోపిస్తున్నారు. మణుగూరుఓసీ విస్తరణ పేరుతో తయారుచేస్తున్న నిర్వాసితుల జాబితాకు రెవెన్యూ రికార్డులకు ఎక్కడా పొంతనలేదని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు రెవెన్యూ కార్యాలయం సాక్షిగా చర్చించుకుంటున్నట్లు తెలియవచ్చింది. దళారీ వ్యవస్థకు దన్నుగా నిలుస్తున్న భూసేకరణ ఉన్నతాధికారిపై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు, వాటిమూలంగా సస్పెండ్ అయిన సందర్భాలు కూడా ఉన్నట్లు తెలిసింది. వాస్తవ లబ్ధిదారుల జాబితా కాకుండా అక్రమార్కులు నిర్వాసితులుగా నమోదవుతున్న ప్రక్రియకు సంబంధించి ఫిర్యాదులు కోకొల్లలుగా వస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు సింగరేణి ఎస్టేట్ అధికారులు ఈఆరోపణలపై దృష్టిసారించాలని కోరుతున్నారు.



# కార్మికుడి మృతిపై కేటీఆర్ ఆరా..!

### ఫోన్‌లో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్ ..
### అందోళన చెందవద్దు ఆదుకుంటామని హామీ ..
### పిల్లల పేర్లపై డబ్బులు అందిస్తామని భరోసా ..
### గతంలో జీతాల ఇబ్బందులు లేవని తెలిపిన మృతుని తల్లి



**ములుగు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తూ పెండింగ్ వేతనం రాకపోవడంతో కార్మికుడు మైదం మహేశ్ పురుగుల మందు తాగి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కార్మికుడి మృతిపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరా తీశారు. ఈ మేరకు రెడ్‌కో మాజీ చైర్మన్ వై సతీశ్‌రెడ్డి కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం మాధవరావుపల్లిలోని మృతుని ఇంటికి చేరుకొని పరామర్శించారు. విషయాన్ని కేటీఆర్‌కు ఫోన్‌లో తెలియజేయగా కేటీఆర్ మృతుని తల్లితో మాట్లాడి మైదం మహేశ్ చనిపోవడానికి గల కారణాలను అడిగారు. ఈ మేరకు మృతుని తల్లి కేటీఆర్‌తో ఫోన్ మాట్లాడుతూ గత 6 నెలలుగా వేతనం రాకపోవడంతో మనస్థాపంలో మృతి చెందాడని తెలియజేశారు. తన కొడుకుకు నలుగురు ఆడపిల్లలు కాగా గతంలో ఒక పాపకు గతంలో జ్వరంతో ఆ సమయంలో సైతం జీతం రాలేదని తెలియజేసింది. పైసల కోసం తిప్పలు పడితే ఒక రెండు వేలు మాత్రమే ఇచ్చారని, ఆ సమయంలో అవి సరిపోక బిడ్డ చనిపోయిందని వివరించారు. ఆరు నెలులగా జీతం పైసలు ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తూ స్మశానంలో పనిచేయించారని, ఇంట్లో భార్య పిల్లలు, తిండి టికాన లేక అవస్థలు పడ్డారని వాపోయింది. కొన్ని రోజుల క్రితం మరో బిడ్డకు జ్వరం వస్తే బయట రెండు వేల రూపాయలు బాకీ తెచ్చి దావాఖానలో చూపించాడని, జీతం కోసం తిరిగి తిరిగి బాధకు గురైన నా కొడుకు మున్సిపాలిటీ వాళ్ళు స్మశాన వాటిక కోసం ఇచ్చిన గడ్డి మందును తాగి చనిపోయాడని తెలిపింది. దీంతో కేటీఆర్ మనసు చెలించిపోయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కేసీఆర్ తరుపున ముగ్గురు ఆడబిడ్డలను ఆదుకుంటామని, పార్టీ తరుపున పిల్లల పేర్లపై ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. రెండు రోజులో సతీశ్‌రెడ్డితో సాయం అందిస్తారని అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. గతంలో ఇలాంటి ఇబ్బందులు ఉండేవా అని కేటీఆర్ అడిగిన క్రమంలో మహేశ్ తల్లి గతంలో ఇలా జీతం ఇబ్బందులు లేవని, ఆరు నెలల నుండి తన కొడుకు చేసిన కష్టం పైసల కోసం గోస పడ్డాడని తెలిపింది. అనంతరం మృతుని అన్న కుమార్తె మైదం జ్యోతి, సతీశ్‌రెడ్డి దృష్టికి మైదం మహేశ్‌తో చనిపోయే ముందు ఎవరు లేని సమయంలో వచ్చి వీడియో తీయించుకున్నారని, నీళ్ళు అనికొని మందు తాగినట్లు చెప్పించారని తెలిపింది. తామంతా ఆ సమయంలో దావాఖానలోనే ఉన్నామని, రెండు, మూడు రోజుల నుండి నీళ్ళు కావాలని అడుగుతుండే వాడని, ఈ క్రమంలో కిరిటి, రఘు అనే ఇద్దరు వచ్చి తన బాబాయ్ అయిన మహేశ్‌తో వారికి అనుకూలంగా మాటలు మాట్లాడించుకొని వీడియోను తీశారని, జీతం రాకపోవడం, వారు పెట్టిన ఇబ్బందుల వల్లనే చనిపోయాడని తెలిపారు. స్పందించిన సతీశ్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ తరుపున సాయం అందిస్తామని, మహేశ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వంతో కొట్లాడుతామని తెలియజేశారు.

# మండల విద్యాశాఖ అధికారి ఏకపక్ష నిర్ణయాల పై అసంతృప్తి

### ఐక్య ఉపాధ్యాయ సంఘాల ఖండన

**వెంకటాపురం,ప్రభాతవార్త** వెంకటాపురం మండల విద్యాశాఖ అధికారి పని తీరు బాగాలేదని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త వేశం ఏర్పాటు చేసి ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యా శాఖా అధికారి తీరు ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిందని వారు తెలిపారు. మండల పరిధిలోని ఉపాధ్యాయ సమస్యల పైన కోర్డినేషన్ మీటింగ్ పెట్టడం లేదన్నారు. తన ఇష్టానుసరంగా వ్యవహరిస్తూ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యుడి నిర్ణయం లేకుండా ఏక పక్ష నిర్ణయాలు తీసుకొంటున్నట్టు పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడి ప్రమేయం లేకుండా ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు డెప్యూటేషన్ చేస్తున్నట్టు ఉపాధ్యా యులు తెలిపారు. ఇదేమిటని అడిగితె నా నిర్ణయాలకు అందరు కట్టుబడి ఉండాలని అంటున్నాడని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకుల తో అమర్యాదగా వ్యవహరిస్తున్నట్టు వివరించారు. ఇటీవలే జరిగిన మండల, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక లో



విద్యాశాఖ అవకతవకలు జరిగాయాని, తమకు కావాల్సిన వారి పేర్లను జిల్లా అధికారులకు పంపినట్టు వారు ఆరోపించారు. ఉత్తమ ఉపాధ్యాయ ఎంపిక కు ముందు ఉపాధ్యాయ సంఘాల తో ఎదుకు చర్చించలేదని నిలదీశారు. పాఠశాలలో ఉపాధ్యా యులకు, విద్యార్థులకు కనీసం మంచి నీటి సౌకర్యం లేకుండా పోయయని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవాలని రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చిన ఐదు వేల రుపాయలు ఏమాయ్యని ప్రశ్నించారు. పాఠశాల స్థాయిలో ఇబ్బందులు ఎదురైనప్పుడు ఉపాధ్యాయులే ఆ సమస్యలను ఎదుర్కోవాలని మండల విద్యా శాఖా అధికారి అంటున్నటు ఉపాధ్యాయులు తెలుపు తున్నారు. ఇదే విషయాన్నీ జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ కు వివరించ నున్నట్టు తెలిపారు. ఈ సమావేశం లో ఏ టి ఎఫ్, ఏ టి ఏ, పి ఆర్ టి యు, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నేతలు కోరం సంతోష్, బొగ్గుల లక్ష్మయ్య, పశువుల సూర్యనారాయణ, భుజింగరావు, నాగరాజు, పూనేం రమణయ్య ఉన్నారు..

### ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న ఆరోపణలు అసత్యం.

**మండల విద్యాశాఖ అధికారి**
**జివివి. సత్య నారాయణ.**

ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న అసత్య ఆరోపణలు ఖండిస్తున్న .ఏ ఒక్క ఉపాధ్యా యులు నాదగ్గరకు సమస్య ఉందని సంప్ర దించలేదు. మండలంలోని పాఠశాలల్లో విద్యా శాతాన్ని పెంచేందుకు అందరి ఉపాధ్యాయులతో కలసి ముందుకు వెళ్తున్నాం. ఏక పక్ష నిర్ణయాలకు తావులేదు.

# త్రిబుల్ ఆర్ వల్ల నష్టపోయే రైతాంగానికి పరిహారం చెల్లించాలి

### ...బండ శ్రీశైలం

**గట్టుప్పల్,7సెప్టెంబర్,ప్రభాతవార్త:** త్రిబుల్ఆర్ రోడ్డు ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయే రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని అమలు చేయాలని, 2013 చట్టం సమర్థవంతంగా అమలు చేసి నష్టపోయే రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని రైతుసంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తెరటుపల్లి గ్రామంలో న్యాయ హక్కులకోసం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్రిబుల్ఆర్ రోడ్డు విస్తరణపై మూడు అలైన్‌మెంట్లను పరిశీలించిందని, అయితే 3వ అలైన్మెంటు అమలు చేయడంలో రైతులు భారీగా భూములు కోల్పోతున్నారని, తక్షణమే ఆ రోడ్డు పనులను నిలిపివేసి రైతులకు నష్టపరిహారం చెల్లించినతరువాత మాత్రమే మిగిలిన పనులను చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. ముఖ్యంగా భూములు కోల్పోయే రైతులకు ఇచ్చే నష్ట పరిహారాన్ని ఓపెన్ వ్యాల్యూవేషన్ ఆధారంగా నాలుగు రెట్లు పెంచి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. లేకపోతే రోడ్డు విస్తరణ పనులు అడ్డుకుంటామని శ్రీశైలం హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు పగిళ్ల శ్రీనివాస్, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, మల్గే శివ, బండారి కృష్ణయ్య, పబ్బు మారయ్య, కట్ట కృష్ణయ్య, సత్తయ్య, విజిలి రాములు, అచ్చిన బీరయ్య,, ఇతర నాయకులు పాల్గొన్నారు.




# రామప్ప ఆలయం ద్వార బంధనం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం ఆలయ అర్చకులు ద్వార బంధనం చేశారు. మధ్యాహ్నం 1 గంటలకు చేసిన ఈ ద్వార బంధనాన్ని సోమవారం సంప్రోక్షణాది పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 6 గంటలకు భక్తుల దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు.

# రామప్ప అద్భుతమైన ఆలయం

### మామునూరు సబ్ డివిజన్ ఏసీపీ వెంకటేష్






**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం మామునూరు సబ్ డివిజన్ ఏసీపీ వెంకటేష్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి శ్రీరామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి ఆలయ చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయం అద్భుతంగా ఉందని, రామప్పకు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు రావడం అదృష్టమని కొనియాడారు. వారి వెంట పోలీసు సిబ్బందీలు ఉన్నారు. రామప్పను సందర్శించిన అమెరికన్ప్రపంచ ప్రసిద్ధి గాంచిన రామప్ప దేవాలయాన్ని ఆదివారం అమెరికా దేశానికి చెందిన అండ్రూ చర్సవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టత, చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి టూరిజం గైడ్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామప్ప ఆలయాన్ని సందర్శించడం అదృష్టమని, ఆలయ శిల్పకళా అద్భుతంగా ఉందని, ఆలయంలో ఆహ్లాదకరంగా ఉందని వారు కోనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేసి ప్రకృతి అందాలను తిలకించారు. అతని వెంట సదా షేక్, భాను ప్రకాష్, స్టేట్ గైడ్ కుమార్ లు ఉన్నారు.


# కారు చీకట్లో పసర గ్రామపంచాయతీ

బతుకమ్మ పండక్కైనా వీధి దీపాలు వెలిగేనా.. ప్రశ్నిస్తున్న ప్రజలు..
గత సంవత్సరం నాడు దసరాకు హైవే పై వెలిగిన వీధి దీపాలు..
పసర లో ఉన్న14 వార్డులలో 8 నెలలుగా వెలుగని వీధి దీపాలు..
కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయరు.
ఉన్నవాటికి మరమ్మతులు చెయ్యరు
పేరుకే జిల్లాలో మేజర్ గ్రామపంచాయతీగా రెండవ స్థానం.
చీకట్లో పసర మేజర్ గ్రామపంచాయతీ, ప్రథమ స్థానం
మండల స్పెషల్ ఆఫీసర్ వీధి దీపాలు వెలిగేలా చొరవ
తీసుకోవాల్సిందే









**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర నాగారం గ్రామపంచాయతీవీధి దీపాలు లేక ,రాత్రి వేళలో( 14) వార్డులలో ఉన్న ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లాలో రెండవ మేజర్ గ్రామపంచాయతీగా పసర నాగారం ఉంది. గ్రామపంచాయతీ పరిధిలో (14) వార్డులు ఉండగా వార్డు లలో సుమారుగా (1500 )వీధి దీపాలు ఉన్నాయి. ఎనిమిది నెలల నుంచి, ప్రతి వార్డులలో వీధి దీపాలు లేక,రాత్రి సమయంలో ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు పద్నాలుగు వార్డులలో కలిపి సుమారుగా (600)కు పైగా వీధిలైట్లు చెడిపోయాయి. వార్డల్లో ఆ వీధి దీపాలు ఎందుకు వెలుగుతలేవని, చూసేవారే లేరు. గత ఐదు, ఆరు సంవత్సరాల నుంచి, కనీసం వీధి దీపాలు చెడిపోయినవి అవి ఎక్కడున్నాయో, కూడా సంబంధిత గ్రామపంచాయతీ కార్యా లయంలో వీధి దీపాలు లేవు. పాతవి వీధి దీపాలు ఎక్కడున్నాయో తెలియదు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్టాక్ రూమ్ లో పాతవి విధి దీపాలు మరమ్మతులు చేసేది ఉంటే కనీసం ఎంతో కొంత వార్డులలో వీధి దీపాల వెలుగులు ఉండేటివి. కార్యాలయంలో పనిచేసే అధికారులకు, సిబ్బందికి ఎవరికి కూడా తెలియని వింత సమస్య... ఎనాడు కూడా అధికారులు కొత్తవి వీధి దీపాలు ఇస్తూనే ఉంటారు. కానీ పాత వీధి దీపాలు ఎక్కడ ఉన్నాయి. వీధి దీపాలుఎందుకు తీసుకొస్తే లేవని, మరమ్మతులు చేస్తే లేవని అడిగిన వారే లేరు. అలాగే విద్యుత్ స్తంభం మీద కార్బన్ ఏమన్నా వచ్చాయా, వీధి దీపాల వైర్ షార్ట్ సర్క్యూట్ ఏమైనా అయిందా, అసలు వీధి దీపాలు ఎందుకు వెలుగుతులేవని, చూసేవారే లేరు. వీధులలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రజలు ఎనిమిది నెలలుగా గ్రామపంచాయతీ చుట్టూ తిరుగుతున్న నిరక్ష ్యప్లు సమాధానం ఇస్తూ దాటే వేసిన సందర్భాలు చాలా సార్లు ఉన్నాయి. రాత్రి సమయంలో ఇళ్లల్లో నుంచి బయటకు రావాలంటే కష్టంగా ఉందని, వీధి దీపాలు ఏర్పాటు చేసిన పాపాన పోలేదని ప్రజలంటున్నారు. అదేవిధంగా తెలంగాణలో రాష్ట్ర ప్రజలకు అతిపెద్ద పండుగైన బొడ్డెమ్మ 12వ తేదీ నుండి సంబరాలు జరగనున్నాయి , (21)బతుకమ్మ, వచ్చేనెల రెండున తేదీ వరకు దసరా సంబరాలు పండగ వాతావరణం నెలకొంటుంది. మరికొన్ని చోట్ల కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్న ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. అభ్యుదయ కాలనీ, పసర నాగారం1,2,7,8,9, వార్డులలో నేతాజీ నగర్, రాంపూర్ 163 వ జాతీయ రహదారి, సమీపంలో ఉన్న కాకతీయ డిగ్రీ కళాశాల గత సంవత్సరం దసరాకు హైవేపై వీధి దీపాలు వెలిగాయి. జాతీయ రహదారి ఇరువైపులా విద్యుత్ సబ్స్టేషన్ వరకు, గత రెండు సంవత్సరాల నుంచి జాతీయ రహదారి మొత్తం చీకట్లో పసర మేజర్ గ్రామపంచాయతీ మొదటి స్థానం లాగానే ఉంది. 10,11, వార్డు వీధులలో ఈ దసరా పండక్కైనా వీధి దీపాలు వెలుగుతాయా అని నాలుగు కండ్ల తో ప్రజలు చూస్తూ ఉన్నారు. దాదాపు 600 పైగా వీధిలైట్లు వెలగడం లేదు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు చెప్పారు ఈ విషయంపై .పసర గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తాహసిల్దార్ సృజన్ కుమార్ వివరణ కోరగా మేజర్ పంచాయతీలోని పలు వార్డులలో వీధి దీపాలు వెలగడం లేదన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని త్వరలోనే వీధి దీపాలు వేయిస్తామని,మండల స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ సృజన్ కుమార్ తెలిపారు. ప్రభాతవార్త ప్రతినిధి ములుగు జిల్లా అధికారి డి.పి. ఓ. దేవరాజ్ చరవాణి లో వివరణ కోరగా. పసర నాగారం మేజర్ గ్రామపంచాయతీ కి సెక్రెటరీ నియమించాలని, సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తున్నామని,ఫైల్ ఇవ్వడం జరుగుతుందని డి.పి.ఓ. దేవరాజ్ అన్నారు. ఈ నెలలో దసరా బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా, జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో అన్ని వార్డులలో వీధి దీపాలు వెలిగేలాగా, మరమ్మతులు చేస్తామని, పసర మేజర్ గ్రామ పంచాయతీ, వీలైన అంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని డి.పి.ఓ. చరవాణిలో తెలిపారు.

## అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసమేనా...ఉపాద్యాయ సంఘం..?

...చల్లం పాండురంగారావు

**మర్రిగూడ,7సెప్టెంబర్,ప్రభాతవార్త:** అవినీతిని కప్పిపుచ్చుకోవడంకోసమేనా అధికారపార్టీకి చెందిన ఉపాధ్యాయసంఘం పనితీరని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు ప్రశ్నించారు.శనివారం ఆయన మర్రిగూడ మండల విలేకరులతో మాట్లాడుతూ ఎంత అవినీతిచేసినా అధికారపార్టీ సంఘం పిఆర్టియు అండదండ దండిగా ఉంటుందని,తనను ఎవరూ ఏమీ చేయలేరని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని హైద్రాబాద్‌లో కలిసి,శాలువాకప్పి,బొకేను అందజేసి కృతజ్ఞతలు తెలిపిన అవినీతి స్థానిక మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ శివస్వరూపరాణిని అభినందించడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.ఆమెకు వంతపాడే మర్రిగూడ ఆదర్శపాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు లింగస్వామి,యాచారం మండలం గునుగల్లు పాఠశాలకు సంబందించిన ప్రవీణ్ అనే ఉపాధ్యాయుడు తనతో కలిసి విద్యార్థులకు ఎంత అన్యాయం జరిగినా ప్రిన్సిపాల్ తప్పేమిలేదని అవినీతి ప్రిన్సిపల్‌కి వంతపాడడానికి సిద్ధంగాఉన్న కొందరు ఉపాధ్యాయులు,వీరికి విద్యార్థుల భవిష్యత్తుతో పనిలేదన్నారు.ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్ పిఆర్‌టియు సంఘానికి చెందినవారైతే ఎంతటి తప్పునైనా కప్పిపుచ్చుకోవచ్చునన్న అంతరార్థం ప్రత్యక్షంగా తెలియజేస్తున్నారని పాండురంగారావు వెల్లడించారు.విద్యార్థులపట్ల అవినీతికి పాల్పడినవారు ఎంతటివారైనా సరే చర్య తీసుకునేవిదంగా సంబంధిత జిల్లా అధికారులు అధికారపార్టీకి చెందిన నాయకులు సహకరించాలని ఆయన కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యావ్యస్థను అభివృద్ధి పరచాలన్న ఆకాంక్షను బేఖాతరు చేస్తున్నారని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు అన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## ఏఎస్ఐ ని ఘనంగా సన్మానించిన జామ మసీద్ కమిటీ సభ్యులు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 7:



స్థానిక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సుబ్బారావు ఉద్యోగరీత్యాఏటూరు నాగారం నుండి కొత్తగూడెం కు బదిలీ కాగా, బదిలీపై వెళుతున్న ఏ,ఎస్.ఐ సుబ్బారావు ను ఆదివారం జామ మసీద్ కమిటీ అధ్యక్షులు అఫ్జల్ పా షా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అఫ్జల్ పాషా మాట్లా డుతూ ఏ ఎస్సై సుబ్బారావు విధి నిర్వహణలోప్రజలతో మమేకమై, ఎ నలేని సేవలు అందించారాని, సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందించార ని కొని యాడారు. ఈ కార్యక్రమంలో జామమసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్న గుంత భారీ గుంతగా తయారయ్యే

163 జాతీయ రహదారిపై చూసుకొని వెళ్లాల్సిందే
వర్షం పడితే ప్రాణాలు గాల్లోకి,
పసర కోటగడ్డ క్రాస్ రోడ్డు మూడు రోజులలో
వరుసగా మూడు ప్రమాదాలు
ఎన్.హెచ్ అధికారుల నిరక్ష ్య ధోరణి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఆదివారం పసర 163 జాతీయ రహదారి కోటగడ్డ క్రాస్ రోడ్ పరిధిలో గత 20 రోజుల క్రితం కురిసిన వర్షాలకి రహదారిపై, చిన్న గుంతగా తయారయ్యి నిత్యం రహదారిపై రాకపోకల వలన భారీ గుంత గా ఏర్పడింది.పసర గ్రామానికి చెందిన సిద్ధార్థ స్కూల్ డ్రైవర్, ద్విచక్ర వాహనదారుడు కీ,గుంత దగ్గరికి వచ్చిన కనిపించక పోవడంతో గుంతల పడిపోవడంతో, తలకు గాయాలయ్యాయి. మూడు రోజుల నుంచి, కార్లు, ద్విచక్ర వాహనదారులు వరుసగా ప్రమాదాలు జరుగు తూనే ఉన్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులు అనునిత్యం ఐ.టీ.డీ.ఏ. కార్యాలయానికి వెళ్లి సాయంత్రం సమయంలో హన్మకొండకు ప్రతిరోజు రహదారి మీదుగా చూస్తూ,నేత్యం వెళుతూనే ఉంటారు. అధికారులకు ఈ మార్గంలో పడిన గోతులు వారి కళ్ళకు కనిపించడం లేదు. ప్రమాదాలు జరుగుతున్న ఎన్. హెచ్. అధికారుల దృష్టికి వెళ్లిన, నిరక్ష ్యంగా మాకెందుకులే అని ఎన్. హెచ్. అధికారులు మన ప్రాంతం కాదుగా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. వర్షం పడితే గుంతల నిండా నీరు చేరి,వాహనం దగ్గరికి వచ్చే వరకు గుంత లేనట్లుగా కనిపించడం ప్రమాదాలకు దారితీస్తుంది. ప్రాణ నష్టం పొంచి ఉన్నది. జాతీయ రహదారిపై ఆ గుంతలో,తరచూ ప్రమాదాలు జరగడం ఆ పరిధిలో ఉన్న షాప్ యజమానులు చరవాణి ద్వారా 108 సహాయంతో,ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు. అదేవిధంగా భారీగా గుంత ఏర్పడంతో, ఇసుక లారీలు కూడా, చతిస్గడ్ నుంచి వచ్చేభారీ వాహనాలు అదుపు తప్పే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రజలు వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్(ఓబీసీ)
# ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు

**ఆదివారం భీమారంలోని ప్రభుత్వ బీసీ కళాశాల హాస్టల్ లో ఓబీసీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహపాల్గొన్న కుడా మాజీ చైర్మన్, ఓబీసీ అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్**

సెప్టెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ జిల్లా భీమారంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఉపాధ్యక్షులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్, డాక్టర్ టి. విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజితవెంకన్న లతో కలిసి కుడా మాజీ చైర్మన్, ఓబీసీ అధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. భీమారంలోని బిసి వసతి గృహంలో ఉన్న 130 మంది విద్యార్థినిలకు ఉచితంగా గైనిక్, థైరాయిడ్, దంత, జనరల్ పరీక్షలు చేసి వారికి సరిపడా మందులను పంపిణీ చేసారు. అనంతరం సుందర్ రాజ్ యాదవ్




మాట్లాడుతూ నిరుపేద బీసీల కుటుంబాలకు చెందినటువంటి విద్యార్థులకు ఓబీసీ ఉచితవైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. బీసీ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నటువంటి బాలికలకు కార్పొరేట్ స్థాయి డాక్టర్ లతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ళు అవుతున్న ఇంకా బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు వెనకబడే ఉన్నారని అన్నారు. బీసీ పిల్లలు విద్యా, ఉపాధి కోసం ఎంత వరకు అయినా పోరాటం చేస్తామని చెప్పారు. చదువుప్రతిభ ఉన్న బీసీ విద్యార్థినిలకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. బీసీ హాస్టల్ లో చదువుకుంటున్న బాలికలకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే నా వంతుగా సమస్య లను పరిష్కారం చేస్తానని సుందర్ రాజ్ యాదవ్ హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని బీసీ హాస్టల్ లలో మెగా హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఒక చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని సందేశం ఇచ్చారు. ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ గడ్డం భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి. విజయలక్ష్మి, జాయింట్ సెక్రెటరీలు ఎం. ఎన్. మూర్తి, కె. నాగరాజు, హాస్టల్ వార్డెన్ ప్రియాంక పాల్గొన్నారు. ఓబిసి ఆర్గనైజేషన్ నేతృత్వంలో జరిగిన మెడికల్ క్యాంపులో డాక్టర్ మేఘన (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ ఆశాదేవి (ఆప్తోలజిస్ట్), డాక్టర్ మోహన్ కృష్ణ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ శృతిక (డెంటల్ ఫిజీషియన్), డాక్టర్ లక్ష్మి ప్రసాద్ (న్యూరో సర్జన్), డాక్టర్ విజయ లక్ష్మి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ హరీష్ యాదవ్ (ఫిజియోథెరపీ !! సైకాలజిస్ట్), డాక్టర్ శంతన్ గుజ్జుల ( ఆర్థోపెడిషన్), డాక్టర్ సౌమ్య గుజ్జుల ( గైనకాలజిస్ట్), డాక్టర్ల బృందం విద్యార్థులకు వైద్య సేవలు అందించింది.




## బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ బాలబాలికల జట్లు ఎంపిక

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ జేఎన్ఎస్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్స్ లో ఆదివారం రోజు ఉదయం ఉమ్మడి వరంగల్ జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపిక ప్రక్రియను నిర్వహించారు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు ఈ క్రమంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి జనగామ జిల్లాలోని కోనూరు గ్రామంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్లను ఎంపిక చేసి ఉమ్మడి వరంగల్ జిల్లా తరఫున బాల బాలికల జట్లను పంపించనున్నారు ఈ సెలక్షన్ ప్రక్రియ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ బేరే వీరన్న అధ్యక్షులు రవీంద్ర కుమార్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి సుదర్శన్ మల్లారెడ్డి ప్రసాద్ రావు అయోధ్య రవి తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ బాధ్యులు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని ఈ ఎంపిక ప్రక్రియను విజయవంతం చేశారు

## డాక్టర్ పాలకుర్తి దినకర్ కు రోటరీ క్లబ్ నేషన్ బిల్డర్ అవార్డు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ సెప్టెంబర్ 7 :

స్థానిక వాగ్దేవి కళాశాలలో ఆదివారంనాడు జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా హనుమకొండ రోటరీ క్లబ్ వారు కాకతీయ ప్రభుత్వ కళాశాల ఆంగ్ల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పాలకుర్తి దినకర్ కు నేషన్ బిల్డర్ అవార్డు ని అందించారు. ఉన్నత విద్యా రంగంలో బోధన, పరిశోధన మరియు పాఠ్యపుస్తకాల రచనా రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా డా.దినకర్ ను ఈ అవార్డుకు ఎంపిక చేసామని రోటరీ క్లబ్ హన్మకొండ అధ్యక్షులు బేతి రవీందర్ రెడ్డి, కార్యదర్శి నరేష్ లు తెలిపారు.డా. దినకర్ కాకతీయ యూనివర్సిటీ ఎమ్మె ఇంగ్లీషులో గోల్డ్ మెడల్,ఎంఫిల్లో ఫస్ట్ ర్యాంక్ మరియు బెంగళూరు లోని రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ శిక్షణ లో దక్షిణ భారతదేశంలోనే మొదటి ర్యాంకును సాధించారు. డా.దినకర్ గతంలో స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు, పీవీ నరసింహారావు మెమోరియల్ అవార్డు, ఇంటి గ్లోబల్ స్పెషల్ అవార్డు లాంటి 15 కు పైగా అవార్డులు అందుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ కోర్సు పుస్తక రచయితగా మాత్రమే కాక మరో 20 కి పైగా పాఠ్య పుస్తకాల రచయితగా విద్యా రంగానికి తమ సేవలు అందించారు. 11 ఇంటర్నేషనల్ 42 నేషనల్ సెమినార్లలో పరిశోధనా పత్రాలు సమర్పించారు. వీరి 76 పరిశోధన పత్రాలు వివిధ జాతీ అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురించ బడ్డాయి. 100కు పైగా కవితలు 60 కి పైగా కథలు మూడు నవలికలను తెలుగు నుండి ఇంగ్లీష్ లోకి అనువాదం చేశారు. వీరికి అవార్డు రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ రజనీలత,డాక్టర్ ఇందిరా దేవి ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్ స్టాఫ్ సెక్రటరీ మాదారపు రవికుమార్ మరియు పలువురు అధ్యాపకులు తమ అభినందనలు తెలియజేశారు




## హనుమకొండ డిపో ఆర్టీసీ బీసీ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**డిపో గౌరాధ్యక్షులుగా బి. సంపత్ కుమార్ యాదవ్**

**అధ్యక్ష, కార్యదర్శులుగా ఏ. రవీందర్, బి ఎన్ చారి**

సెప్టెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



ఆదివారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లో హన్మకొండ డిపో ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీసీ సంఘం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎమ్. ఎస్. రావు, రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్యలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో హనుమకొండ డిపో నూతన అధ్యక్షుడిగా ఏ. రవీందర్, కార్యదర్శిగా బి. ఎన్. చారి ఎన్నికయ్యారు. 20 మంది సభ్యులతో డిపో నూతన కమిటీ వేయడం జరిగిందని రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. సమావేశ అనంతరం హనుమకొండ డిపో గౌరవ అధ్యక్షులుగా బంక సంపత్ కుమార్ యాదవ్ ని డిపో కమిటీ నూతన గౌరవ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హనుమకొండ డిపో నూతన అధ్యక్షుడిగా ఏ. రవీందర్, కార్యదర్శిగా బి ఎన్ చారి చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా కె. నీరజ, మైకల్ రాజు, వైస్ ప్రెసిడెంట్ లు గా ఎం.ఏ. కుమార్, ఎం. స్వప్న, సహాయ కార్యదర్శులుగా ఎస్. విమలాకర్, ఎం. ఆర్. కుమార్, ఉదయ్ కుమార్, కోశాధికారిగా బి. రాజేష్, కమిటీ సభ్యులుగా టి. ఎన్. మూర్తి, వి. రాజేష్, బి. రాజు, జి. సుందరయ్య. జి. రవి, ఎన్. శ్రీనివాస్, పి. రమేష్, టి. సుజాత, జి. రాధిక ఎన్నికయ్యారు. సమావేశ అనంతరం హనుమకొండ డిపో నూతన గౌరవ అధ్యక్షునిగా బి. సంపత్ కుమార్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని ఆయనకు డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎ. రవీందర్, బి ఎన్ చారి, రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎమ్. ఎస్. రావు, రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, మరియు కమిటీ సభ్యులు శాలువా లు బొకేల తో ఘనంగా సన్మానించారు. బంక సంపత్ కుమార్ యాదవ్ తోపాటు ఆయన సతీమణి కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు బంక సరళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంక సంపత్ కుమార్ యాదవ్ బంక సరళాలు మాట్లాడుతూ ఆర్టీసీ హనుమకొండ డిపో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కి శుభాకాంక్షలు తెలుపుతూ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కి అన్ని విధాలుగా తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి మహోన్నత మైనది

**వరంగల్ ఎంపీ. డాక్టర్ కడియం కావ్య**

ప్రభాత వార్త విద్యా విభాగం హన్మకొండ సెప్టెంబర్ 7 :

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండ, రాఘవేంద్ర కన్వెన్షన్లో నిర్వహించిన ప్రైవేట్ టీచర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదన్నారు. విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి రాజీ పడకుండా పని చేస్తానన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ వ్యక్తిగత విజయానికి కాకుండా విద్యార్థుల, సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రైవేట్ టీచర్లు ఏకమై సంస్థగా తమ హక్కుల కోసంపోరాడాలన్నారు.అనంతరం టీచర్లతో కలిసి ఎంపీ బతుకమ్మ ఆడారు.మహిళలు పురుషులతో పోల్చుకుంటే డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉండటం వారి ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్య సేవల లభ్యతపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. మహిళలు సాధికారతతో పాటు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, డిజిటల్ గ్యాప్ను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు టీచర్లను ఎంపీ సత్కరించారు. తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఫౌండర్ ముజీబ్ ఖాన్, ప్రెసిడెంట్ ఫర్జానా తాసీమ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆ ఇద్దరు నయ వంచకులే

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**రైతుల పక్షాన సాగునీటి కోసం పాదయాత్ర**

**వెంకటాపురం నుండి నష్కల్ వరకు సాగిన పాదయాత్ర**

ఐనవోలు,ప్రభాతవార్త

సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇద్దరు నమ్మిం చి మోసం చేసే నయ వంచకు లేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు ఘాటుగా విమ ర్శించారు.స్టేషన్ ఘన్ పూర్ ని యోజకవర్గ పరిధి ఐనవోలు మండలం వెంకటాపురం గ్రా మం నుండి నష్క ల్ వరకు రై తుల పక్షాన సాగునీటి కోసం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రా జయ్య చేపట్టిన పాదయాత్ర ను మాజీ మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భం గా మాజీ



మంత్రి ఎర్రబెల్లి మా ట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి,ఎ మ్మెల్యే కడియం శ్రీహరి ఇద్దరు తనతో తిరిగిన వారేనని వారి బుద్ధి ఎట్లాంటిదో తెలుసని,తు పాకి రామన్న,పిట్టల దొర మా టలు చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు.ఎన్నికల్లో అధికా రం కోసం హామీలు ఇచ్చి అమ లు చేయకుండా మాయ మాట లు చెబుతూ కాలయాపన చే స్తున్నారని మండిపడ్డారు.దేవా దుల కాలువల్లో సాగునీరు లేక యూరియా కోసం రైతులు అరి గోసలు పడుతున్నారన్నారు.అవినీతి ఆక్రమణలో ప్రజల సొమ్ము దోసుకుంటూ వారి స మస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేస్తున్నారని ధ్వజ మెత్తారు.దేవాదుల ప్రాజెక్టులు ఉప్పుగల్లు,చెన్నూరు,పాలకుర్తి రిజర్వాయర్ల పై రీ ఎస్టిమేషన్ల పేరిట 1000 కోట్లకు అదనంగా పెంచి ఎక్కడి పనులు అక్కడే దివాలా తీసినట్టు ఉంచారన్నా రు.పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా మొద్దు నిద్ర మేల్కొని తక్షణమే ఆ పనులను పూర్తి చేసి రైతుల కు సాగునీరు అందించాలన్నా రు.బీఆర్ఎస్ హాయంలో 104 కోట్లతో 3ఎత్తిపోతల ప్రాజెక్టులు మంజూరు కాగా పెండింగ్ లో ఉన్నాయన్నారు.పెండింగ్ బిల్లు లు,రీ డిజన్ ఎస్టిమేషన్ పేరిట కాంగ్రెస్ వాళ్లు కమిషన్లకు కక్కు ర్తి పడి పనులు ముందుకు పో నివ్వడం లేదని విమర్శించా రు.రాష్ట్రంలో కరెంటు కోతలు, సాగునీరు తిప్పలు ,యూరియా కొరత వరి కొనుగోళ్ల, అరకొర రుణ మాఫీతో రైతులు ఇబ్బం ది పడుతున్నారన్నారు.రాబో యే ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బు ద్ధి చెప్పేందుకు ప్రజలు సి ద్ధం గా ఉన్నారన్నారు. రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏనుగుల రా కే ష్ రెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు తంపుల మోహన్, వివిధ మండలాల నాయకులు,గ్రామాల సీనియర్ నాయకులు , తాజా,మాజీ కార్పొరేటర్లు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.



# వరంగల్ వార్త

## వీరభద్రుని ఆలయ మూసివేత

భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర ఆలయం ను మూసివేశారు. ఆదివారం రోజున చంద్రగ్రహణ సంభవిస్తున్న అందున ఆలయం బంధనం చేయడం జరిగిందని ఈనెల 8న సంప్రోక్షణ జరిపిన తదనంతరం యధావిధిగా అభిషేకములు అర్చనలు స్వామివారి అర్జిత సేవలు నిర్వహించబడునని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. ఆలయ బంధన కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రాజయ్య ఉప ప్రధానార్చకులు రాంబాబు అర్చకులు వీరభద్రయ్య వినయ్ శర్మ శరత్ చంద్ర రవి శర్మ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులే భవిష్యత్ నిర్మాతలు

**చిట్టి చేతులు గొప్ప మార్పులో భాగం అయ్యాయి**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**

సెప్టెంబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపెల్లి కి చెందిన చిన్నారులు మట్టి వినాయక విగ్రహాన్ని సొంతంగా తయారు చేసి గణేష్ నవరాత్రుల్లో భాగంగా ప్రతిష్టించారు. విద్యార్థుల్లోని పర్యావరణ పరిరక్షణ స్పూర్తిని మెచ్చిన ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆ చిన్నారుల మండపాన్ని



ఇటీవల నిర్వహించిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా సందర్శించారు. కాగా ఆ చిన్నారుల ప్రతిభను గుర్తించిన వినయ్ భాస్కర్ ఆదివారం రోజున తన ఇంటికి పిలిపించి వారిని అభినందించారు. ఆ చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారుల్లోని సామాజిక స్పృహ ను మెచ్చుకున్నారు.చిన్నారులకు బహుమతిగా జామెట్రి బాక్స్ లు, బిస్కెట్ ప్యాకెట్, చాకొలెట్స్ అందించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. విద్యార్థి దశలోనే చిన్నారులకు సామాజిక బాధ్యత విషయాలపై అవగాహనా కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు అక్షి త, వశిష్ట, అనుశ్వి, విశ్వాన్, ఆదిత్య, శ్రీహర్ష, కీర్తి, రోహిత్, సాయి శరణ్య, మనస్వి, భవ్యశ్రీ, శ్రీనిత్య, సాత్విక్, రుత్విక్, సాయిదీప్, సహస్ర, నాయకులు రఘు, ప్రవీణ్, నవీన్, రంజిత్, అనిల్, పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణంలో తక్షణమే నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలి

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి రేషన్ చౌక ధరల దుకాణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ రేషన్ డీలర్ల తో మాట్లాడినట్లు మీడియాతో వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మొది ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకం ఎంతో మేలు చేస్తుందని ఈ రోజు పెద ప్రజలు సంతృప్తి గా తింట్టు న్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని తెలంగాణ ర్రాష్టానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు వినియోగించుకుంట్టున్నారని అన్నారు వెంటనే మండలంలోని చౌక ధర దుకాణాల్లో ప్రధానమంత్రి ఫోటోను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమములో బీజేపీ పార్టీ నాయకులు శ్యాం మ్ సింగ్ చల్ల రవీందర్ రెడ్డి ఎడ్ల రఘోతం రెడ్డి మద్దె అనిల్ అంబిర్ శ్రీనివాస్ గొర్రె శ్రీకాంత్ మొదలగు వారు పాల్గొన్నారు...

# యూరియా అమ్మకాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి

బయ్యారం,ప్రభాత వార్త,సెప్టెంబర్ 7

బయ్యారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,తాహసిల్దార్ నాగరాజు మండల వ్యాప్తంగా కొనసాగుతున్న యూరియా అమ్మకాలను ఆదివారం పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండల వ్యాప్తంగా ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రెవిన్యూ యంత్రాంగం వ్యవసాయ, పోలీస్ సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పక్కా ప్రణాళికతో యూరియా సరఫరా చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ సహకార,ఆగ్రోస్ ప్రైవేట్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అమ్మకాలను క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా పారదర్శకంగా అమ్మకాలను కొనసాగించుటకు ప్రత్యేక అధికారులను నియమించి అన్ని



విభాగాల సిబ్బందితో ముందుకు సాగుతున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారిని రాంజీ ఆదివారం అన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా యంత్రాంగం ప్రతి ఒక్కరికి ఏరియా అందించడం కోసం ప్రత్యేక ప్రణాళిక,కార్యచరణ ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు, అందులో భాగంగానే ఆదివారం ఉదయమే ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు,వ్యవసాయ శాఖ అధికారులు,ఎంపీడీవోలు అన్ని విభాగాల సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాల వద్ద విధులలో ఉండి అమ్మకాలను సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం కేంద్రాలలో ఉన్న స్టాక్ వివరాలు ప్రతి ఒక రైతుకు సమాచారం అందిస్తూ ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించడం జరుగుతుందనీ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి,రెవిన్యూ సిబ్బంది,ఏఈఓ, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో వ్యక్తి మృతి

భీమదేవరపల్లి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



కొత్తపల్లి గ్రామంలో బ్రిన్ స్ట్రోక్ తో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్కిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో ఆదివారం ఉదయం తెల్లవారుజామున మృతి చెందాడు. గ్రామ ప్రజలందరూ చంద్రశేఖర్ మృతిని శోకసముద్రంలో ఉన్నారు. మృతుడి పట్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మండల సురేందర్, మండల రెడ్డి సంఘం సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి మిత్రబృందమైన కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, కొంగల రామచంద్ర రెడ్డి గుండేటి శ్రీధర్ గుడికందుల భాస్కర్ గుడికందుల వెంకట్ గుడికందుల శ్రీనివాస్ శ్రీహరి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు.

## ఏకె చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం

**- కులమతాలకు అతీతంగా రక్తదానం చేసిన దాతలు**

**- రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదాతలు కావడమే**

**- ట్రస్టు కన్వీనర్ మాజీద్ అఫ్సర్**

*జనగామ టౌన్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

రక్తదానం చేయడమంటే మరొకరికి ప్రాణదాతలు కావడమేనని జనగామ ఏకే చారిటబుల్ ట్రస్టు కన్వీనర్ మాజీద్ అఫ్సర్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని గుండ్లగడ్డలో ఏ.కే చారిటబల్ ట్రస్ట్ కన్వినర్ మాజీద్ అఫ్సర్ ఆధ్వర్యంలో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రముఖ వైద్యులు, ట్రస్ట్ ఛైర్మెన్ డాక్టర్ అబ్దుల్ మొయిజ్ హాజరుకాగా, దాతలు పెద్దఎత్తున రక్తదానం చేశారు. ఈ సందర్భంగా



మాజీద్ అఫ్సార్ మాట్లాడుతూ ఏకే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద మధ్యతరగతి వర్గాల కోసం కొన్నేళ్లుగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామని, అలాగే మీలాద్ ఉన్ నబి పురస్కరించుకొని సమాజానికి మేలు చేసే రక్తదాన శిబిరం వంటి కార్యక్రమం నిర్వహించామని, రక్తదానం



అనేది ప్రాణదానం వంటిదేనని, ఒక యూనిట్ రక్తం ద్వారా నలుగురికి ప్రాణం దక్కుతుందని ఆయన తెలియచేశారు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు పెరగాలని కోరారు. ముఖ్యంగా యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రేరణ కలిగిస్తుందని మతపరమైన వేడుకలను శాంతి, సామరస్య వాతావరణంలో జరుపుకోవడమే కాకుండా, సమాజానికి ఉపయోగకరంగా ఉండేవిధంగా జరపడం మంచి ఉదాహరణ అని తెలిపారు. తమపిలుపు మేరకు పెద్దసంఖ్యలో వచ్చి రక్తదానం చేసిన దాతలకు ముఖ్యంగా యువకులకు ధన్యవాదాలు తెలియచేశారు. కాగా, ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన రక్తదాన శిబిరంలో 58మంది రక్తదాతలు రక్తదానం చేయగా వారికి రక్తదానంచేసిన సర్టిఫికెట్లను ముఖ్యఅతిథులు అందచేశారు. కార్యక్రమంలో సైఫ్, కైఫ్, అర్షద్ ఉర్ రెహమాన్, మొయిజ్, గౌసి, సాదిక్, మాజీ కౌన్సిలర్ సమద్, మహమ్మద్ అజారుద్దీన్, సాజిద్, షకీల్, జాని, గులాం, ముజ్జు, టిప్పు, రియాజ్, రిజ్వాన్, అశ్రఫ్, ఖాదర్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



## సబ్ సెంటర్లలో యూరియా అందుబాటులో ఉంది

**- వ్యవసాయాధికారి విధ్యాకర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలంలో వ్యవసాయశాఖ ద్వారా, సహకార కేంద్రం బచ్చన్నపేట ద్వారా యూరియా అదనపు సేల్ కౌంటర్లు ఐదు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి విధ్యాకర్‌రెడ్డి



తెలిపారు. ఈసందర్భంగా కొన్నే రైతు వేదిక పరిధిలో కొన్నే సబ్‌సెంటర్, లింగంపల్లి రైతు వేదిక పరిధిలో లింగంపల్లి సబ్‌సెంటర్, పడమటి కేశవాపూర్ పరిధిలో నాగిరెడ్డిపల్లి సబ్‌సెంటర్, ఆలింపూర్ పరిధిలో కట్కూర్ సబ్‌సెంటర్, కోడవటూర్ రైతు వేదిక పరిధిలో కోడవుటూర్ సబ్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయా సబ్‌సెంటర్లకు యూరియా అందుబాటులో చేసి ఆయా గ్రామాల రైతులకు ముందుగా సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆయా రైతు వేదిక పరిధిలోని గ్రామాల రైతులందరూ ఆసబ్ సెంటర్‌లలో యూరియా తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. రైతులందరూ ఈ అవకాశాన్ని వారి గ్రామాల పరిధిలోనే ఉపయోగించుకోగలరని కోరారు.

## బాధిత కుటుంబానికి స్నేహితుల సహాయం

*తరిగొప్పుల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

తరిగొప్పులమండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2008-09 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన "స్నేహం కోసం ఫౌండేషన్" తరుపున, అదే బ్యాచ్‌కు చెందిన



మండలంలోని బొత్తలపర్రె గ్రామ భూక్య సంపత్ తండ్రి లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ స్నేహంకోసం ఫౌండేషన్ లక్ష్యం - స్నేహితుల మధ్య అనుబంధాన్ని కాపాడుతూ, అవసరమైన సమయంలో అండగా నిలబడటం, ఇదే మార్గంలో ప్రతీమిత్రునికి అండగా నిలిచే ప్రయత్నం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో చింతల జైపాల్, అంకం రాజు, సురేందర్, జాటోత్ శ్రీను, వేణు, సంపత్, రామకృష్ణ, రాజు, శరత్ తిరుపతి, ఎల్. శ్రీను, సంపత్, బాలు, పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధిపథంలో నడవాలంటే మోడీప్రభుత్వంతోనే సాధ్యం

*తరిగొప్పుల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ స్థానిక ఎన్నికల ప్రచారం మండలపరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల్ సంయోజక్ దండ్యాల బిక్షపతిరెడ్డి, మండలఅధ్యక్షుడు శ్రీనివాస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ దేశం మరింత అభివృద్ధి పథంలో నడవాలంటే నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు జీల సతీష్ యాదవ్, యువమోర్చా నాయకులు రాజుయాదవ్, సంపత్ యాదవ్, అనిల్ నాయక్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.






## మృతురాలు కుటుంబానికి పరామర్శ

*నర్మెట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని ఆగాపేటకు చెందిన వల్లంపట్ల వజ్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న డిసిసి



ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి ఆదేశాలతో పార్టీ శ్రేణులు ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. పరామర్శించిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌలి, పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, నాయకులు కొముర వెంకన్న, గౌరబోయిన కరుణాకర్, శనిగరం సుదర్శన్, కొత్త ఫిలిప్, బుడ్డ నరేష్, కందుల నవీన్, బొడ్డు ఎల్లయ్య, వల్లంపట్ల సుధాకర్, కందుల కిరణ్, చిన్న వెంకటయ్య, చిరంజీవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం

*నర్మెట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని, గ్రామ గ్రామాన కాషాయ జెండా రెపరెపలా ఆడాలని కొయ్యడు నవీన్ గౌడ్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు సూచనలతో మండలశాఖ అధ్యక్షుడు



ధరావత్ రాజు ఆధ్వర్యంలో ప్రభాస్ సంపర్క్ యోజన పల్లె పల్లెకు బిజెపి గడపగడపకు బిజెపి కార్యకర్త కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలకేంద్రంతో పాటు గండి రామవరంలో ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడారు. ప్రతీకార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామపంచాయతీలకు వందశాతం నిధులు ఆవాస్ యోజనలో పేదవారికి ఇండ్లు మరుగుదొడ్లు రైతులకు ఏడాదికి రూపాయలు 6వేలగ్రామీణ సడక్ యోజనలో రోడ్లు గ్రామాలలో సిసిరోడ్లు రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఐదు కేజీల సన్నబియ్యం ఉపాధిహామీ పథకం బిజెపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్చార్జి అంకుగారి శశిధర్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు బిక్షపతి, రంగుమురళి, మెతుకు సిద్ధులు, రాజు, జంగిటి నాగేశ్వర్, చెవుల రాజు, కొర్ర నరేష్, పాతూరు నారాయణరెడ్డి, కుర్ర సాయినాథ్, సుధాకర్, కొమురయ్య, శేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పదివేల ఆర్థికసాయం

*నర్మెట, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ కొంపల్లి ఎల్లయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వరెడ్డి సూచనల మేరకు పార్టీ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్దిరాజురెడ్డి నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కొంపెల్లిరాజు, గుండేటి రాజశేఖర్, గజ్జెల్లి రాజు, ఎర్రవెల్లి బాబు తదితరులు ఉన్నారు.

# అక్కల్‌చెడలో ప్రమాదకరంగా వాటర్ ట్యాంకులు

చెన్నారావుపేట– ప్రభాతవార్త:

పది కాలాల పాటు మన్నికగా ఉండాల్సిన వాటర్ ట్యాంకులు ప్రమాదకరంగా మారిన దుస్థితి మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నెలకొంది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి శుద్ధిచేసిన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే గ్రామ పరిధిలోని హర్యానాయక్, లచ్చినాయక్‌తండాల్లో రెండు నూతన భగీరథ వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. పర్యవేక్షణ లోపం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ట్యాంకుల నిర్మాణంలో నాణ్యత లోపించిందని గతంలోనే స్థానికులు చెప్పిన సందర్భాలు ఉన్నాయి.

**–ప్రమాదకరంగా వాటర్ ట్యాంకులు...**

కాగా ఈ రెండు తండాలలో నిర్మించిన వాటర్ ట్యాంకులు ప్రస్తుతం ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేగాక భగీరథ నీటి సరఫరాలో పనిచేస్తున్న సిబ్బంది నిత్యం ప్రాణాలతో అరచేతిలో



పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పందంటున్నారు. ట్యాంకుపైకి వెళ్లాల్సిన మెట్లు అప్పుడే శిథిలావస్థకు వచ్చి కూలిపోయాయంటున్నారు. పలు చోట్ల ట్యాంకు ఊటలాగా నీళ్ల లీకై వస్తున్నాయంటున్నారు. ఉదయమే నీటిని పంపిణి చేసందుకు వెళ్లే సిబ్బంది వాటిని చూసి భయాందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అంటున్నారు.

**–పట్టించుకోని అధికారులు...**

కాగా ఈ రెండు ట్యాంకులు ప్రమాదకరంగా మారిన



సంబంధిత కాంట్రాక్టర్ కాని అధికారులు కాని పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపడితే మూడు నాళ్ల ముచ్చటగానే మారిందంటున్నారు. ఇందుకు పర్యవేక్షణ లేకపోవడం కాంట్రాక్టర్ అశ్రద్ధ మూలంగానే ఇలా జరిగిందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకులను పరిశీలించి తక్షణమే నివారణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**–చర్యలు తీసుకుంటాం: ఏఈ రణదీర్**

గ్రామ పరిధిలోని రెండు ట్యాంకుల్లో పాక్షికంగా దెబ్బతిన్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఏఈ రణదీర్ ప్రభాతవార్తతో పేర్కొన్నారు. గతంలోనే ఒకసారి పరిశీలించడం జరిగిందన్నారు. అయినప్పటికి మరోసారి ట్యాంకులను పరిశీలించి నివారణ చర్యలు చేపడుతామన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం

నల్లబెల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి అనారోగ్యంతో మరణించడంతో ఆ కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఇబ్బందికరంగా మారడంతో గ్రామస్తులు ఏకమై ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాయిలుపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. కొండాయలుపల్లి గ్రామానికి చెందిన. రేశోజు రాజయ్య ఇటీవల అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రాణాలు దక్కలేదు. ఆ గ్రామం చిన్న గ్రామం అయినప్పటికీ గ్రామస్తులు ఏకమై తమ వంతుగా ఆర్థిక సహాయంగా వసూలు చేసి మృతుడు రాజయ్య కుటుంబానికి రూ. 55700/ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఎల్లవేళలా మేము అండగా ఉంటామని గ్రామస్తులు ధైర్యాన్ని నింపారు. ఆర్థిక సాయం అందించిన గ్రామస్తులకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు విద్యారంగంలో ముందుడాలి

నర్సంపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

మున్నూరు కాపులు విద్యారంగంలో ముందుండాలని నర్సంపేట మున్నూరు కాపు పటేల్ పరపతి సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆదివారం నర్సంపేటలో మున్నూరు కాపు ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యాయులుగా ఎంపికైన మున్నూరు కాపు కులానికి శ్రీరామ్ శెట్టి రాజ్యలక్ష్మి ్ర, లక్కాకుల రమేష్‌ను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులు వివిధ ఉద్యోగాలలో రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. అలువాల బిక్షపతి, పరాచీకపు సదానందం, గందె చంద్రమోళి, నూకల కృష్ణమూర్తి, వాసంశెట్టి సంపత్,రావు శీలం రమేష్, గంద్రతి రమేష్, కడారి కుమారస్వామి, బండి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీల రిజర్వేషన్ చట్టబద్ధమే

**-ప్రొఫెసర్ సీతారామనాయక్**

నర్సంపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



లంబాడీల రిజర్వేషన్ చట్టబద్దమే అని ప్రొఫేసర్ సీతారామ్‌నాయక్ అన్నారు. ఆదివారం నర్సంపేట లోని అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీగా వచ్చి ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో లంబాడీల ఆత్మగౌరవసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాబూరావు లంబాడి కోయ గుండోల మధ్య చిచ్చుపెట్టి జాతి ఆత్మ గౌరవం దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఏకంగా లంబాడీలు బంజారా లు సుగాలీలు వీరు ఎస్టీలు కారు అని చెప్పి తెలంగాణ హైకోర్టులో అప్పిలు వేశారని, తెలంగాణ హైకోర్టులో కొట్టివేయబడినది తిరిగి సుప్రీంకోర్టులో కేసు వేశారన్నారు. వెంటనే స్పందించిన సుప్రీంకోర్టు ఆయా తెలుగు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అందుకనే తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలకు ప్రమాదం పొంచి ఉన్నది ఇట్టి విషయంపై లంబాడీలు బంజారాలు సుగాలీలు పిలువబడే మనం నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైనది మనం మేలుకోకపోతే రాబోయే భవిష్యత్ తరాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ కార్యక్రమకంలో లంబాడీల హక్కుల పోరాట సమితి రాఊష ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్, డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ మనోజ్ లాల్, బానోత్ సారంగపాణి నాయక్, జాటోతు చేతిరామ్, డాక్టర్ రాజ్ కుమార్, గొల్య నాయక్, రమేష్ నాయక్, శంకర్ నాయక్, జగన్ నాయక్, వినోద్ నాయక్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సొసైటి డైరెక్టర్ మృతి

నర్సంపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



నర్సంపేట సొసైటి డైరెక్టర్ కోమాండ్ల రాజిరెడ్డి అనారోగ్యానికి గురై ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో మృతిచెందారు. మండలంలోని దాసరిపల్లి గ్రామానికి చెందిన రాజిరెడ్డి గతంలో జరిగిన సహకార సంఘం ఎన్నికల్లో సొసైటి డైరెక్టర్‌గా గెలుపొందారు. కిడ్నీ సమస్యతో బాదపడుతూ ఆసుపత్రిలో చేరిన రాజిరెడ్డి చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఆయన మృతిపట్ల సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, పాలకవర్గం సంతాపం తెలిపారు.

## నర్సంపేట వార్త

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఉత్తమ ఉపాధ్యాయురాలు సునీతను స్థానికులు ఆదివారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన లింగాల ప్రవీణ్‌కుమార్ సతీమణి సునిత మహబూబాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్‌గా(సైన్స్) పనిచేస్తున్నారు. ఇటీవలే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయురాలు సునిత రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైంది హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం చేత అవార్డు అందుకుంది. ఈ మేరకు అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు దంపతులను స్థానిక గ్రామ పంచాయతీల వద్ద కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అమిరోద్దిన్, ఉప్పరి కొమురయ్య, మేడి సాయి, కన్నం కుమార్, కుండె భద్రయ్య, ఉప్పరి నర్సింహస్వామి, ముర్రి వీరస్వామి, అన్న కొమురయ్య, మహేందర్, అనిల్, సారంగం, రవీందర్, సదయ్య, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల సంఘం అధ్యక్షులుగా నరేష్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



జాతీయ మానవ హక్కుల నూతన మండల కమిటిని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మంద నరేష్, ఉపాధ్యక్షుడిగా అలువాల కళ్యాణి, ప్రధాన కార్యదర్శిగా నూనె తిలక్, మండల అధికార ప్రతినిధిగా భూక్య రాజు, సోషల్‌మీడియా ఇంచార్జిగా ముర్రి సంతోష్, సభ్యులుగా చందర్, సురేష్, శివలు ఉన్నారు. ఈ ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో కమిటిని బలోపేతం చేస్తూ అవినీతి అక్రమాలపై పోరాటం చేస్తామన్నారు. ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలుస్తామన్నారు.

# బీరన్న యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డు వేళం

దుగ్గొండి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావి గ్రామంలో బీరన్న ఆలయం దగ్గర శ్రీ బీరన్న యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేళం పాటలో అమ్మ స్వరూపరాణి కుమారస్వామి పాల్గొని లడ్డు వేలంని రూ.13516 దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రుల్లో మహాగణపతికి సమర్పించిన లడ్డు దక్కించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. ఆ గణనాథుని కృపతో ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు మరింత సంతోషంగా, వైభవంగా నిర్వహించుకోవాలని ఆశిస్తున్నామన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రేగొండలో లక్ష్మీనరసింహస్వామి స్వాగత తోరణం ప్రారంభోత్సవం**



రేగొండ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇటీవల 10 లక్షల రూపాయలతో నిర్మించిన స్వాగత తోరణాన్ని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జిల్లాను టూరిజం హబ్ గాఏర్పాటు చేస్తూ అనేక నిధులను కేటాయించి పనులు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యాలు కొడవటంచ ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని వైభవంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, నాయకులు పుల్లూరి బాబురావు, ఎర్రబెల్లి రవీందర్ రావు, మోడెం ఉమేష్ గౌడ్, పున్నం రవి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, మేకల బిక్షపతి, మైస బిక్షపతి, పట్టెమ్ శంకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, కోలపాక సాంబయ్య, ముడతనపల్లి శంకరయ్య, పొనగంటి వీరబ్రహ్మం, పాత పెల్లి సంతోష్, మట్టిక సంతోష్, వావిలాల రమేష్, దుగ్యాల రాజేశ్వరరావు, సూరం వీరేందర్, సూదనబోయిన ఓం ప్రకాష్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బుర్గుల ప్రమాదా దేవి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మెపా

నర్సంపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ పరిధిలోని రాజపల్లె గ్రామానికి చెందిన రేగుల నర్సమ్మ ముదిరాజ్ మృతిచెందగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మెపా రాష్ట్ర ,జిల్లా,మండల కమిటీ సభ్యులతో కలసి ఆదివారం పరామర్శించారు. ఈ పరామర్శలో ఆయనతో పాటు మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, సభ్యులు పొన్నం రమేష్ ముదిరాజ్, రేగుల. శ్రీనివాస్ ముదిరాజ్,బూస నరసింహరాములు,పొన్నం కుమార్ ముదిరాజ్, పొన్నం కృష్ణ ముదిరాజ్, పొన్నం సదానందం ముదిరాజ్, పొన్నం మల్లయ్య ముదిరాజ్, పొన్నం రవి ముదిరాజ్,పొన్నం నాగరాజు,పొన్నం వేణు , పొన్నం వంశీ,రేగుల అరుణ్ రాజ్ ముదిరాజ్,రేగుల సుభాష్ ముదిరాజ్ ,రేగుల వెంకటేశ్వర్లు ముదిరాజ్ పిట్టల రాజు,నూనె సాంబయ్య,ముత్యం ఐలయ్య, ముత్యం భూమయ్య,ముత్యం కిషోర్ ముత్యం కిరణ్ ముదిరాజ్ లతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.



## రూ.32116 పలికిన గణపతి లడ్డువేలం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలోని గణపతి లడ్డు వేలానికి అత్యధిక ధర పలికినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాత్రి గణపతి నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ముందుగా లడ్డువేలం చేపట్టగా గ్రామానికి చెందిన మైలారం గణేష్ అనే యువకుడు వేలం పాటలో రూ.32116 పలికి లడ్డును కైవసం చేసుకున్నారు. కాగా యువకుడు రికార్డు స్థాయిలో మూడు పర్యాయాలు వేలంలో గణపతి లడ్డును దక్కించుకోవడం జరిగిందన్నారు. లడ్డును దక్కించుకున్న యువకుడి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

**-అక్కల్‌చెడలో...**

కాగా మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నిమజ్జన వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన పడిదెం అనిల్ అనే యువకుడు 18500 వేలం పాడి లడ్డును దక్కించుకున్నారు. అలాగే లక్కీ డ్రాలో ముస్లిం చిన్నారి మహ్మద్ అలైనా గెలుపొంది లడ్డును చేజిక్కించుకుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పులుచేరు రాజేందర్, ఒంటరి అశోక్, పడిదం అనిల్, కర్రెల్ల శివ, ఇస్లావత్ స్వామినాయక్, పడిదెం రాకేష్, సురేష్, సుశీల, రాజు, పెండ్యాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించారు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఎంజెపి పాఠశాలను ఆకస్మిక తనిఖీ**

**విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**



ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గణపురం మండలంలోని గాంధీనగర్ లోని మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాల (బాలికలు)ను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే విద్యార్థుల తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కాంపౌండ్ గోడ, సీసీ కెమెరాలు, గ్రౌండ్ లెవలింగ్, బెంచీలు, డైనింగ్ హాల్ తదితర సమస్యలను విద్యార్థులు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే అట్టి అన్ని పనులను సకాలంలో పూర్తి చేసేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, చోటే మియా,కాల్వ రామ్ రెడ్డి, మునిగాల రమేష్, మాదం సుధాకర్, భువన సుందర్, భూక్య సమ్మయ్య, రత్నం బాబు, కొండపర్తి శంకరా మూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## నేడు జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ**

టేకుమట్ల సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల సమస్యల పరిష్కారం కొరకు నేడు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు పెన్షన్లకు 4 వేల నుండి 6 6000 వరకు పెంచాలి అలాగే వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, చేనేత కార్మికులకు 2000 నుండి 4 వేల వరకు ఇస్తానని చెప్పి గద్దనెక్కిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీలు అమ్ములు పరచలేదని, మోసం చేసిన ప్రభుత్వానికి నేడు జరిగే మహాధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పెన్షన్ లబ్దిదారులు హాజరై తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ, వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు అంబుల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

చిట్యాల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం తలపెట్టనున్న మహా ధర్నాను పింఛన్ దారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ ఆధ్వర్యంలో మండలంలోని చల్లగరిగ, జూకల్, అందుకు తండా, ఒంటిప్ప తండా గ్రామాలలో పింఛన్ దారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ నాయకుడు నేరెళ్ల ఓదెలు మాదిగ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పెన్షన్ లను పెంచుతామని హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు నాయుడు పింఛన్ దారులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచాడని గుర్తు చేశారు. వికలాంగులు, ఇతర చేయుత పింఛన్ దారులైన 50 లక్షల మంది పక్షాన మందకృష్ణ మాదిగ నిలిచి పోరాడడానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నా కార్యక్రమానికి వికలాంగులు, పింఛన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం వికలాంగుల జిల్లా నాయకులు జేరిపోతుల ఓదెలు, మండల ప్రధాన కార్యదర్శి ఎండి మున్నేరు, ఎమ్మార్పీఎస్ జూకల్ గ్రామ అధ్యక్షుడు ఐలయ్య , చల్లగరిగ గ్రామ అధ్యక్షులు దూడపాక రాజు, దూడపాక దివాకర్, ఐలయ్య, రాజు, రాజయ్య, వంశీ, వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# 9న వరంగల్‌లో శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి

**-సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్ననాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొంతమంది కుట్రలు పన్నుతున్నారని దీన్ని ఎవరు కూడా సహించరని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్ననాయక్ అన్నారు. ఆదివారం స్థానిక ఐఎంఏ హాల్లో అర్జున్ చవాన్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న వరంగల్ జిల్లాకేంద్రంలో లంబాడీల శాంతిర్యాలీకి ప్రతి ఒక్క లంబాడ బిడ్డ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని కుట్రలు




చేసినా లంబాడీలను ఏమి చేయలేరని ఇది కేవలం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడం కోసమేనని, లంబాడీల ద్రోహి రేవంత్‌రెడ్డి ఆడిస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే అన్నారు. రాజ్యాంగ బద్ధంగా తెలంగాణలో లంబాడీలను షెడ్యూల్ ట్రైబ్స్‌గా గుర్తించి 3మే1978 తేదీని విడుదల చేసిన జీవో నెంబర్ 149ను గుర్తుచేసుకోవాలన్నారు. బంజారాలు, ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్న అగ్రవర్ణ పార్టీలను లంబాడాలను బహిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ నెహ్రూనాయక్, డాక్టర్ రవీందర్‌నాయక్, డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ కార్యదర్శి హరినాయక్, భీమానాయక్, మంగిలాల్‌నాయక్, బోడ లక్ష్మణ్, చందులాల్‌నాయక్, బిచ్చనాయక్, శ్రీనునాయక్, మంగిలాల్‌నాయక్, రామునాయక్, శంకర్‌నాయక్, గిరిజన సంఘాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దు

**-జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల**

చిన్నగూడూరు,సెప్టెంబర్7,ప్రభాతవార్త:



రైతులు యూరియా గురించి ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల తెలిపారు. ఆదివారం మండలంలోని ఉగ్గంపల్లి, జయ్యారం గ్రామంలో యూరియా పంపిణీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులందరికి అందుతుందని ఎవరు కూడా ఆందోళనకు గురికావోద్దన్నారు. ఆమె వెంట చిన్నగూడూరు మండల వ్యవసాయ అధికారి భాస్కర్, ఏఈవోలు శిరీష, సరిత, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాదుల శ్రీనివాస్‌ను పరామర్శించిన ప్రముఖులు

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్7,ప్రభాతవార్త:

మహబూబాబాద్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాతృమూర్తి శనివారం మరణించారు. ఈ మేరకు ఆదివారం పలువురు ప్రముఖులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రీనివాస్‌ను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, ప్రముఖ వాగ్గేయకారుడు గోడిశాల జయరాజ్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సారంపల్లి వెంకటరెడ్డి, డాక్టర్ భూక్య వెంకట్‌రాములు, బొద్దుపల్లి ఉపేందర్, మల్లయ్య, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పార్నంది రామయ్య, అక్షరం ప్రభాకర్, డోలి సత్యవతి, డోలి కిరణ్, సిపిఐ ఎం.ఎల్ చంద్రన్న, కొత్తపల్లి రవి, నల్లు సుధాకర్‌రెడ్డి పలువురు ప్రముఖులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



# మినరల్ వాటర్‌లో పురుగులు దర్శనం

**-నిబంధనలు పాటించని వాటర్‌ప్లాంట్ యజమాన్యం**

**-అధికారుల పర్యవేక్షణ లోపం**

**అంటున్న ప్రజలు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మున్సిపాలిటి పరిధిలో మినరల్ వాటర్ క్యాన్‌లో పురుగులు దర్శనం ఇస్తుండడంతో ప్రజలు బెంబెలెత్తిపోతున్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందుతున్న ఈ సమయంలో వాటర్‌ప్లాంట్ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్లాంట్ యజమానులు సరైన మోతాదులో నీటిని ఫిల్టర్ చేయకపోవడంతో మినరల్ వాటర్‌లో పురుగులు వస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.



అదేవిధంగా వాడిన ఫిల్టర్‌లనే అనేక రోజులుగా వాడడం ద్వారా దాని నుండి వచ్చే నీటిని త్రాగడం ద్వారా కూడా రోగాల బారిన పడుతారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు ఫిల్టర్ కావడానికి మోతాదులో లిక్విడ్ పోయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. వాటర్ క్యాన్‌లు వారానికి ఒకసారి బ్రష్‌లతో ఉప్పు కలిపి శుభ్రం చేయాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా వాటర్‌ప్లాంట్ యజమాన్యం ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మినరల్ వాటర్‌ప్లాంట్‌లో సరైన నిబంధనలు పాటించకపోవడం వలన పురుగులు దర్శనమిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటిలో ఉన్న ఇతర కొన్ని వాటర్‌ప్లాంట్‌లు ప్రభుత్వ నిబంధనలు పాటించడంలేదనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా సంబంధిత శాఖ అధికారులు ఎవరు కూడా తనిఖీలు చేపట్టకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటర్‌ప్లాంట్‌లపై తనిఖీలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

**మహబూబాబాద్ వార్త**
మహబూబాబాద్, తొర్రూరు

## దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతుంది

**-ఆవునూరి మధు**

బయ్యారం,సెప్టెంబర్7,ప్రభాతవార్త:



భారత దేశ ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో నియంతృత్వ ఫాసిస్టు విధానాలు అమలు జరుగుతున్నాయని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. ఆదివారం మండలంలోని అల్లిగూడెంలో బానోత్ నర్సింహ అధ్యక్షతన జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ(ఎం.ఎల్)అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అర్బన్ నక్స్‌లైట్‌ల పేర లౌకిక ప్రజాస్వామిక శక్తులపై ఉక్కుపాదం మోపుతున్నారని, ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసిలను, మావోయిస్టులను హతమారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాలుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేస్తూ వస్తుందని తద్వారా గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. హైకోర్టు ఆదేశాలను సైతం పాటించకుండా అనేక సాకులు చెబుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రాల పాలనలో ప్రజల హక్కులు హరించబడుతున్నాయని ప్రజల హక్కుల పరిరక్షణ కోసం విప్లవ పార్టీ న్యూడెమోక్రసిని ఆదరించాలన్నారు. పార్టీ శ్రేణులు స్థానిక ఎన్నికలకు సన్నదం కావాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ, పార్టీ నాయకులు యాకన్న, పూనెం బిక్షంలు ప్రసంగించారు. ఈ సమావేశంలో మాదంశెట్టి నాగేశ్వరరావు, మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ హోలి, భూక్య రాము, శోభన్, గంగారపు బిక్షం, సూర్నపాక రాంబాబు, పూనెం లింగన్న, పూనెం వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి, చింత కృష్ణ, భూక్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల కుటుంబాలను జాతీయ కుటుంబాలుగా గుర్తించాలి

మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్7,ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను జాతీయ కుటుంబాలుగా గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం లీగల్ అడ్వైజర్ బి.రవీంద్రగుప్తా డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా స్వాతంత్ర్య సమరయోదుల ప్రతినిధి రఘువంషి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి నెల మొదటి ఆదివారం ఉదయం 10గంటల 10నిమిషాలకు జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నాడు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న కుటుంబాలు నేడు దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. వారిని జాతీయ కుటుంబాలుగా గుర్తించి గుర్తింపు కార్డులు అందజేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల సంఘం వారసుల ప్రతినిధి సింగు రమేష్, ముత్తులింగం, నీలం సత్యం తదితరులు పాల్గొన్నారు.



# డిటిఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,




డిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్నం రామ్ రెడ్డి అధ్యక్షతన గర్ల్స్ హై స్కూల్ జగిత్యాల నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇప్పటివరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఏ నరేందర్ గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతిపై మంచిర్యాల జిల్లా వెళ్ళినందున జిల్లా శాఖ కార్యదర్శిగా ఉన్నటువంటి గట్ల సంతోష్ గారిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి డి శ్యామ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఏ నారాయణ రెడ్డి హాజరైనారు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రామేశ్వర్ రవీందర్ రెడ్డి గారు పద్మ కార్యదర్శులుగా రాజేందర్ గంగరాజన్ గారు నీలం సంపత్ అడిట్ కమిటీ కన్వీనర్ హరికృష్ణ గారు సాగర్ హాజరైనారు నూతన కార్యదర్శిగా ఎన్నికైన గట్ల సంతోష్ గారికి అభినందిస్తూ కమిటీ ఆమోదం తెలుపనైనది.

# చంద్రగ్రహణం ప్రభావం

## దుబ్బ రాజన్న ఆలయం మూసివేత

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలం లో పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బ రాజన్న ఆలయం ను సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. ఆదివారం ఉదయం 11.25 గంటలకు స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం 12గంటలకు ఆలయాన్ని మూసివేశారు. సోమవారం గ్రహణ మోక్ష అనంతరం ఉదయం ఆలయ సంప్రోక్షణ, ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రాతఃకాల పూజలు నిర్వహించి అనంతరం ఉదయం 8గంటల నుంచి భక్తులకు తిరిగి దర్శనాలకు అనుమతించనున్నట్లు ఆలయ ఈవో అనూష అర్చకులు తెలిపారు.

# శ్రీరామ టవర్స్ క్యాంపస్ లో వినాయక నిమజ్జనం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జగిత్యాల పట్టణం లోని ధరూర్ క్యాంపు శ్రీరామ టవర్స్ క్యాంపస్ లో వినాయక నిమజ్జనం సందర్భంగా గణ నాథునికి పూజలు నిర్వహించి, లడ్డు వేలం లో రాంచందరావు, చంద్రమోళి, ఈశ్వర్, కొమురయ్య పాల్గొని 50116/ కైవసం చేసుకున్నారు. అనంతరం మహిళలు, యువకులు, పిల్లలు ఆటపాటలతో, డప్పుచాప్పులతో, కొలహాటలతో, నృత్యలతో అలరించి గణ నాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# హౌసింగ్ బోర్డ్ పార్క్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



పట్టణంలో జగిత్యాల హౌసింగ్ బోర్డ్ పార్క్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డు వేలం ఆకట్టుకుంది. ఈ వేలంలో స్థానిక కొయ్యడ రవీందర్ రెడ్డి మమత దంపతులు రూ. 31,116లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు సంతోషం వ్యక్తం చేశారు.

# శ్రీ ధన్వంతరి దేవాలయంలో పూర్ణిమ పర్వదినం సందర్భంగా ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



భాద్రపద మాసం శుక్లపక్షం, పూర్ణిమ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ జరిగింది సూర్య భగవానుని సూర్యునికి అంకితమైన పవిత్రమైన రోజు. ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, నాయిని విద్యాసాగర్ రావు, వడ్ల గట్ట శంకర్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, రాజేష్, ధనూరి సాయికృష్ణ, చెన్నూరి శ్రీధర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

## - రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే

## - రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్.

కొత్తగూడెం, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజం సరియైన దారిలో ఉండాలంటే ఉపాధ్యాయులే బాధ్యత తీసుకోవాలని రోటరీ జిల్లా గవర్నర్ ఎస్. వి. రామ్ ప్రసాద్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని "ఇండియన్ మెడికల్ అసోసియేషన్" హాల్ లో జరిగిన "నేషన్ బిల్డర్ అవార్డు" ప్రధానోత్స వ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రోటరీ ముఖ్యంగా శాంతి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయడమే కాక, ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకి కృషి చేస్తుందని అన్నారు. రోటరీ కార్యక్రమాల్లో భాగంగా విద్య, పర్యావరణ పరిరక్షణ, మాతా శిశు ఆరోగ్య పరిరక్షణ, మహిళా సాధికారత, సమాజ అభివృద్ధి వంటి రంగాలలో పనిచేస్తూ దాదాపు 220 దేశాలలో విస్తరించి ఉన్న అతిపెద్ద సేవా సంస్థ అని, ఇటువంటి సంస్థ నుండి నేషన్ బిల్డర్ అవార్డు పొందటం ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం అని సూచించారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరింత ఉత్సా హంతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హాజరైన మరో అతిథి పూర్వ జిల్లా గవర్నర్ జె. అబ్రహం మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం 36 సంవత్సరాల చరిత్ర కలిగిన క్లబ్ అని రాష్ట్రంలోనే మొట్టమొదటి లింబ్ సెంటర్ ను ఏర్పాటు చేసిన క్లబ్ అని ఈ క్లబ్ ద్వారా ఎన్నో వేల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల నుండి అత్యుత్తమ సేవలందించిన 15 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సత్కరించారు. ఇదే కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన నలుగురు వ్యక్తులకు కూడా ఒకేషనల్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు జక్కుల రవికుమార్ , ప్రధాన కార్యదర్శి ఎస్. చలపతిరావు, రోటరీ వోకేషనల్ డైరెక్టర్ పి. సుజాత, క్లబ్ ట్రైనర్ ఉండేటి ఆనందకుమార్, సీనియర్ రోటరీ సభ్యులు అంకం పాపయ్య, రోటరీ సభ్యులు నాగరాజశేఖర్, ప్రసన్నకుమార్, పి. వెంకట్రామయ్య, పాతూరి. దుర్గారాణి, పోసాని. అరుణ, సిరిమళ్ళ. సత్యనారాయణ, పగడాల. సుధారాణి, అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వారి బంధుమిత్రులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

నర్సింహుల పేట సెప్టెంబర్ 7 ప్రభాత వార్త

మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలమల్ల నరేష్ అన్నారు ఆదివారం పెద్దనాగరం గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని నిజమైన లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ గ్రామంలో కమిటీ మెంబర్లు ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి తమ ఇష్టానుసారం లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని దీనిపై స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని రాబోయే రెండో విడతలో లబ్ధిదారులను ఎంపిక చేసేటప్పుడు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఎంపిక చేయాలని ఆయన అన్నారు.



# ఆలయ బోర్డు కు పంది మాంసం విక్రయాల ఫ్లెక్సీ

## చర్యలు తీసుకోవాలని హిందు సంఘాల డిమాండ్

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బహిరంగంగా పంది మాంసం విక్రయాలు జరుపుతున్నారు.. నిబంధన ప్రకారం పంది మాంసాన్ని విక్రయం చేయద్దని అధికారులు చెబుతున్న దాన్ని య ం దే చ్ఛ ం గా వి న్మ రి న్తు న్నా రు.. విక్రాయాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో రామాలయం ఆలయ బోర్డు కు ఓ వ్యక్తి ప్రతి ఆదివారం పంది మాంసం అమ్మబడునని ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం విస్మాయం కలిగిస్తుంది. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.




# ఉద్యమ నేతకు సీఐటీయూ జిల్లా కమిటీ అశ్రు నివాళి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 7 – ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఉద్యమ నేత జియావుద్దీన్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారిలు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అడవితల్లి బిడ్డలకు అత్యంత నాణ్యమయిన మెనూ అందించి, ఐటీడీఏ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదివాసి పిల్లలకు మంచి చదువును అందించడంలో టీచరుగా, ఆశ్రమ స్కూల్ హెడ్మాస్టర్ గా, వార్డెన్ గా అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు, చింతూరు మండలం గూడూరు మొదలుకొని, వీఆర్ పురం మండలం సోములగూడెం, భద్రాచలం మండలం కొత్తూరు నారాయణపురం వరకూ ఏజెన్సీ ప్రాంతంలో సుదీర్ఘకాలం పనిచేశారు పని చేసారు. పార్టీకి ఆడిటర్గా భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యులుగా, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులుగా విశేష సేవలు అందించారు. ఏజెన్సీ విద్యార్థులకు అత్యంత ఆత్మీయుడు. ఆయన రిటైర్ అయ్యి స్వగ్రామం సుబ్లేడుకు వచ్చి ఉన్నారు. తిరుమలాయపాలెం పార్టీ మండల కార్యదర్శిగా, డివిజన్ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులుగా కూడా పని చేశారు. ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత కూడా సుబ్లేడు గ్రామానికి వచ్చేసి అక్కడి నుండి మండలానికి డివిజన్ కు సేవలు అందించారు.

# యూరియా వేదికలుగా రైతు వేదికలు

## ఫలించిన అధికారుల వ్యూహం

## ప్రశాంతంగా యూరియా పంపిణి

*గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త*

నెల రోజుల తర్వాత మండలంలో యూరియా పంపిణి వ్యవహారం ఆదివారం కాస్తా ప్రశాంతంగా కొనసాగింది. ఇన్ని రోజులుగా గూడూరు పిఎసిఎస్ వద్ద రైతులకు యూరియా పంపిణి ప్రక్రియ అధికారులకు పెద్ద తలనొప్పిని తెచ్చిపెట్టగా తాజాగా తీసుకున్న నిర్ణయంతో కొంత ఊరట లభించిందని చెప్పవచ్చు. ఉన్నతాధికారుల సూచనల మేరకు మండలంలో క్లస్టర్ల వారీగా యూరియా పంపిణి చేయాలని తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలనిచ్చింది. టోకెన్ల జారీ ప్రక్రియకు కూడా స్వస్తి పలకడంతో ఊపిరి పీల్చుకున్నంత పనైంది. ఈనెల 6న మండలంలోని పంచాయతి కార్యదర్శులు, ఎఇఓలతో పాటు తహసిల్దార్, ఎంపిడిఓ, ఎఓ, పోలీసు అధికారులతో కలిసి ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో యూరియా పంపిణిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సి న చర్యలపై చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నారు. యూరియా స్టాక్ పాయింట్లు, వ్యవసాయశాఖ క్లస్టర్ల వారీగా యూరియా పంపిణి ప్రక్రియను విభజించారు. దీని ప్రకారం ఆదివారం చేపట్టిన యూరియా



పంపిణి ప్రశాంతంగా కొనసాగింది. పిఎసిఎస్ గూడూరు గిడ్డంగికి ఆదివారం 888 యూరియా బస్తాలు రాగా మండలంలోని మట్టెవాడ, మచ్చర్ల, ఊట్ల గ్రామాల రైతులకు గూడూరు రైతువేదికలో ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా 444 యూరియా బస్తాలు విక్రయించగా పొనుగోడు రైతు వేదిక లో ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా పొనుగోడు, రాములుతండా, అయోధ్యాపురం ప్రాంతాల రైతులకు 444 యూరియా బస్తాలు విక్రయించారు. ఈ కౌంటర్లలో డబ్బులు చెల్లించి రశీదులు పొందిన రైతులు గూడూరు పిఎసిఎస్ గిడ్డంగి నుండి యూరియా బస్తాలు తీసుకున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం రెండు రైతువేదిక భవనాలు యూరియా పంపిణికి వేదికలు కాగా యూరియా కోసం వచ్చిన రైతుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో కొంతమంది వెనుదిరిగి వెళ్లిపోయారు. ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ నాగభవాని, సిఐ సూర్యప్రకాష్ పర్యవేక్షణలో ఆదివారం ఈ పంపిణి ప్రక్రియ కొనసాగింది. ఇదిలా ఉండగా ఈనెల 8న (సోమవారం) కూడా మండలంలోని బొల్లెపెల్లి, రాజనపల్లి గ్రామాల రైతులకు 444 యూరియా బస్తాలు పంపిణి చేయనున్నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. గూడూరు రైతువేదిక భవనంలోనే రైతులు డబ్బులు చెల్లించి రశీదులు పొంది గూడూరు పిఎసిఎస్ గిడ్డంగిలో యూరియా బస్తాలు తీసుకోవాల్సి ఉంటుంది. మొత్తానికి ఇన్ని రోజులుగా పిఎసిఎస్ వద్ద కొనసాగిన గందరగోళానికి తాత్కాలికంగా తెరపడినట్లయింది. పెద్ద సంఖ్యలో రైతులు రావడం...యూరియా అయిపోగానే మిగిలిన రైతులు తమకు కూడా యూరియా కావాలంటూ రోడ్డెక్కి ఆందోళన చేయడం, అధికారులు వారిని బ్రతిమిలాడి సర్దిచెప్పి పంపించడం జరిగేది. టోకెన్ విధానానికి స్వస్తి పలికి క్లస్టర్ల వారిగా రోజుకు కొన్ని గ్రామాల చొప్పున పంపిణి చేపట్టడంతో యూరియా లొల్లి ఇక్కడ కొంతమేరకు తగ్గిందనే చెప్పవచ్చు.

# సేంద్రియ వ్యవసాయంతో మంచి దిగుబడి

## 13 సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయ పద్ధతి పాటిస్తున్న ఆదర్శ రైతు మిట్టపల్లి రామన్న.

జగిత్యాల ప్రభాతవార్త

బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో ఆదర్శ రైతు మిట్టపల్లి రామన్న గత 13 సంవత్సరాలుగా ఆర్గానిక్ పద్ధతిలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్నరు.ఆర్గానిక్ పద్ధతులలో సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రామన్న గురించి తెలుసుకొని మహాత్మ జ్యోతిబా పూలే, కరీంనగర్ వ్యవసాయ విద్యాలయం విద్యార్థులు ఆదివారం బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామంలో ఆర్గానిక్ పంటలపై అవగాహన పెంచుకునేందుకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పంచగవ్య, బీజామృతం, నీమాస్త్రం, అగ్నాస్త్రం , వర్మీ కంపోస్ట్ ఎరువులను ఎలా తయారు చేయాలో రామన్న విద్యార్థులకు చూపించారు. 13 సంవత్సరాలుగా రసాయన ఎరువులు వాడకుండా కూరగాయలు, మామిడి, వరి పంట సాగు చేస్తున్నామన్నారు. దేశవాళీ ఆవులను పెంచుతూ భూసారం పెంచేందుకు కంపోస్టు ద్వారా ఎరువుల ఉత్పాదన, దేశీయ ఆవులను పెంచుతూ గోమూత్రం , పేడ ద్వారా మంచి దిగుబడి సాధిస్తున్నామన్నారు. విషతుల్యం కానీ పంటలు సాగు చేసేందుకు 13 సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్నామని ఆదర్శ రైతు రామన్న విద్యార్థులకు తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆహారం అంతా విషతుల్యం అవుతున్నదని మనిషి జీవించడానికి ఆరోగ్యానికి కాపాడుకోవడానికి ముఖ్యమైన ఆహారాన్ని సేంద్రీయ పద్ధతిలో పండించడం ద్వారానే ఆరోగ్యంగా ఉండగలమని రసాయనాలతో పండించిన పంటల వలన వింత రోగాలతో మనుషుల ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రకృతి మనకు ప్రసాదించిన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ పాటించేలా ప్రజలలో అవగాహన కల్పించాలని సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన కళాశాల విద్యార్థులు అవగాహన పెంచుకోవడం చాలా మంచి కార్యక్రమమని ఈరోజు వ్యవసాయ క్షేత్రంలో తెలుసుకున్న నేర్చుకున్న విషయాలను రైతులందరికీ తెలియజెప్పాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు రామన్న వ్యవసాయ క్షేత్రం లో అద్భుతమైన ప్రకృతి ఆధారిత వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకుందామని ఇంత గొప్ప జ్ఞానాన్ని తమకు అవగాహన ద్వారా అందజేసినటువంటి ఆదర్శ రైతుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు శృతి, స్నేహలత, దీప్తి, ప్రణీత, శ్రావణి, హరిణి పాల్గొన్నారు.






# దేశిరాం ను డి డి భాత్యల నుండి తొలగించాలి : తుడుందెబ్బ

*కొత్తగూడ సెప్టెంబర్ 07 ప్రభాత వార్త*

మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి గిర్జన సంక్షేమ అధికారి గా విధులు నిర్వర్తిస్తున్న గుగులోత్ దేశిరాం డి డి భాద్యతల నుండి తొలగించాలని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆగబోయిన రవి వాట్సప్ ద్వారా తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఈ కా ర్యాలయం కు వచ్చిన నాటి నుండి అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని,



కార్యాలయ పరిధిలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలు, వసతీ గృహల లో తనిఖీల పేరుతో అక్కడ పని చేస్తున్న ఉద్యోగుల పట్ల అసబ్యంగా అ మర్యాదగా దుర్భాషలు ఆడుతూ, ఇష్టా రీతిన అక్రమ డిప్యూటేషన్స్, డబ్బులు ఇస్తే రాత్రికి రాత్రే అతి వేగంగా వెంటనే ఎలాంటి కాగితపు పూర్వక ఆదేశాలు లేకుండా ఆర్డర్స్, బదిలీలు చేర్పులు మార్పులు చేస్తూ కార్యాలయం ను తన ఆదాయ వనరుగా అక్రమ సంపాదనే ధ్యేయంగా కార్యాలయం కు పొద్దంతా టూర్ పేరిట కాలయాపన చేసి సాయంత్రం 5 గంటలకు చేరుకొని రోజు వారీ అక్రమ సంపాదన కోసం షెటిల్ మెంట్స్ చేసుకుంటూ తన విధులను కొనసాగిస్తున్నాడని ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఈ కార్యాలయం కు తమ సమస్య లను ఫిర్యాదు చేయడం కోసం వస్తుప్పటికి వారికి అందుబాటు లో ఉండకుండా ఇష్టారాజ్యాంగ వ్యాహరిస్తున్న ఇంచార్జి డి డి దేశిరాం ను తక్షణమే ఈ భాత్యల నుంచి తొలగించి చిత్త శుద్ధి తో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్య ల పరిష్కారం కోసం పాటు పడే అధికారిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేయాలి

*గూడూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త*

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్‌కుమార్ కోరారు. మండలంలోని భూపతిపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన బిజెపి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గడచిన పదకొండేళ్లుగా పేద వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అరాచకాలను ఎండగట్టాలని అన్నారు. ఇదిలా ఉండగా భూపతిపేట గ్రామపంచాయతి పరిధిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి 50 కుటుంబాల వారు బిజిఎపిలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి సురేందర్, చెల్పూరు వెంకన్న, వాంకుడోతు మోతీలాల్, ఇందుభారతి, దారావత్ దేవేందర్, మేర్గు మల్లయ్య, చెల్పూరి శ్రీశైలం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గానికి ఘనంగా సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త,

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని జగిత్యాల పట్టణానికి చెందిన "అమరాత్ మిల్లత్ ఈ ఇస్లామియా ఏడ్యూకేషన్ కమిటీ" ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెరిటోరియస్ అవార్డులను అందజేశారు.జగిత్యాల పట్టణంలోని మదీనా గెస్ట్ హౌస్ లో ఆదివారం ఏర్పాటు చేసిన మెరిటోరియస్ అవార్డ్స్ ఫంక్షన్ లో భాగంగా జగిత్యాలకు చెందిన "అమరాత్ మిల్లత్ ఈ ఇస్లామియా ఏడ్యూకేషన్ కమిటీ" ఆధ్వర్యంలో నాయకులు ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్



జగిత్యాల జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ తోపాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేణికుంట శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆముద లింగారెడ్డి,జిల్లా కార్యనిర్వాహక సభ్యులు డాక్టర్ అజామ్,జిల్లా ఈసీ సభ్యులు బుగ్గారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్లను శాలువా తో ఘనంగా సన్మానించి మెరిటోరియస్ అవార్డ్స్ జ్ఞాపికలను అందజేశారు. మొదట ఏడ్యూకేషన్ కమిటీ నాయకులు నూతనంగా ఎన్నికైన జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించి మిల్లత్ అవార్డ్స్ జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏడ్యూకేషన్ కమిటీ అధ్యక్షులు యం. ఏ బారి, సెక్రటరీ మంజూర్, మునిమోద్దీన్, మసి ఒద్దీన్, అఫ్సర్, పట్వారి సాజీద్, అఖిల్, ఒద్దీన్ జావిద్, ఆదిల్ పటేల్, సజిల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు తప్పని యూరియా కష్టాలు

**-మధ్యరాత్రి నుండి క్యూ లైన్ లో రైతులు**

**-మా గోడును పట్టించుకునే వారే లేరా....!**

నల్లబెల్లి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఆరు కాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు యూరియా తిప్పలు తప్పడం లేదు అంటే అది నిజమే అనుకోవాలి. యూరియా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు మాకందుతుందో అని ఆందోళనకు గురవుతున్న రైతులు అర్ధరాత్రి నుండి క్యూలైన్లో ఉండి యూరియా కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు వాపోయిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి యూరియా లోడ్ వచ్చిందని తెలియడంతో మండల కేంద్రం తో పాటు సమీప గ్రామాల అన్నదాతలు శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆడ మగ అనే భేదం లేకుండా క్యూలైన్లో నిలబడి తెల్లవారులు ఎప్పుడు



యూరియా అందుతుందో అని ఎదురుచూస్తూ ఉన్నామని అన్నదాతలు పేర్కొన్నారు. మరోపక్క స్థానిక రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖఅ అధికారి బన్న రజిత తో పాటు సిబ్బంది రైతన్నలను క్యూలో నిల్చోబెట్టి రైతులకు టోకెన్లను అందించారు. ఇక్కడ టోకెన్ తీసుకొని వెళ్లి ప్రాథమిక వ్యవసాయ సహకారంలో మళ్లీ క్యూ లైన్ లో నిలబడి వారికి సంబంధించిన వ్యవసాయ పత్రాల కార్డులు చూపిస్తూ ఒకే ఒక్క యూరియా తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. వృద్ధులు వికలాంగులు చిన్నపిల్లలు సైతం లైన్లో నిలబడాల్సిన దుస్థితి నెలకొందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యూరియా బస్తాల కోసం పడిగాపులు కాస్తున్న సమయం వల్ల వ్యవసాయ పనులు చేసుకోలేక



పోతున్నామని పలువురు రైతుల పేర్కొన్నారు. ఈ సమస్య తలెత్తడానికి కారణము ప్రభుత్వమేనని ముందస్తు యూరియా ఎంత కావాలో అంచనా వేయకపోవడమే ఈ అన్నదాతల కష్టాలకు నిదర్శనమని పలువురు రైతులు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు మార్పు అంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ మా గోడు అటు పాలకులు ఇటు అధికారులు పట్టించుకోరా అని రైతన్నలు దీనంగా తమ బాధను వెల్లపించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పాలకులు అన్నదాతలకు అవసరమైనన్ని యూరియా బస్తాలు ఎలాంటి క్యూలైన్ లేకుండా అందుబాటులో ఉంచాలని వీటితోపాటు ఏ ఆంక్షలు లేకుండా యూరియా బస్తాలు నేరుగా రైతన్నలకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాజకీయాల కతీతంగా రైతన్నలము ఏకమై ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి యూరియా బస్తాలు వచ్చేవరకు పోరాడుతామని పలు గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ పక్క క్యూ లైన్ లో రైతులు యూరియా బస్తాలు మళ్లీ దొరుకుతాయో లేదో అని ఒకరినొకరు తోసుకుంటూ వెళ్లడంతో వెళ్లడంతో కొద్దిసేపు తోపులాట జరగడంతో స్థానిక ఎస్సై వి గోవర్ధన్ సిబ్బందితో రైతు వేదిక వద్దకు వెళ్లి రైతులను సమన్వయపరిచి క్యూ లైన్ లో నిలబెట్టి టోకెన్లను క్రమ పద్ధతిగా రైతులకు అందించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా బస్తాలు పూర్తిగా అయిపోవడంతో మిగిలిన సుమారు 100 మంది రైతులకు మరోచోట టోకెన్ల పద్ధతి ద్వారా అటు వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ లు వెంట ఉండి యూరియా బస్తాలు ఇప్పించారు.. అనంతరం వచ్చిన అన్నదాతలకు యూరియా బస్తాల స్టాక్ లేదని తెలియడంతో అన్నదాతలు దిగాలుగా వెని తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను జటిలం చేయకుండా పరిష్కరించి అన్నదాతల యూరియా కష్టాలను విముక్తి చేయాలని పలువురు రైతులు పేర్కొన్నారు.

# అనుమతి లేకుండా కెనాల్ మొరమును తరలింపు

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 7

జెసిబి సహాయంతో మొరాన్ని తవ్వి సొమ్ము చేసుకుంటున్నా అక్రమార్కులు.ఇంత చేస్తున్న అధికారులు కళ్ళు మూసుకుంటున్నారని కక్కర్తి పడుతున్నారని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇంత జరుగుతున్న ఇటువైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదు.రాయపర్తి : ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలోని మొరాన్నీ జెసిపి ల సహాయంతో తవ్వకాలు జరిపి అక్రమార్కులు జేబులు నింపుకుంటున్న సంఘటన రాయపర్తి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గుబ్బడి తండాలో ని ప్రాంతంలో ఇరువైపులా





మట్టిని కొందరు జెసిబి సహాయంతో తవ్వి పెద్ద పెద్ద లారీలు మోరాన్ని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక లారీ వేయి ల్లో వసూలు చేస్తూ లక్ష ల లో అక్రమంగా సంపాది స్తున్నారు. పది లారీలు ఉపయోగించి గంటల వ్యవధిలో సుమారు 1000 కి పైగా ట్రిప్పులు మొరాన్ని తరలిస్తున్నారు. అధికారులు అనుమతి తీసుకుని మట్టి తవ్వకాలు చేసుకోవాల్సి ఉండగా ఎలాంటి అనుమతి లేకుండా తవ్వకాలు చేసి అక్రమార్కులు డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. మండల శివారు నుండి వరంగల్ నాయుడు పంపు వరకు ఇష్టారాజ్యంగా జరుపుకుంటున్నారు. కెనాల్ కి భద్రత ఇరువైపులా ఉండే మట్టిని తవ్వడంతో కేనాలు కాలువ భవిష్యత్తులో దెబ్బతినే అవకాశం ఉంటుందని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారరా. దీంతో పాటు కేనాలకు ఇరువైపులా ఉన్న భూ యజమానులు వారు జెసిబిల సాయంతో తవ్వి మొరం అమ్మి ఒకవైపు భూమిని సొమ్ము చేనుకుంటున్నారు. దీంతోపాటు కెనాల్ కు కట్ట బాగా బద్రత ఉన్న మట్టిని తొలగిస్తూ పక్కనే ఉన్న వారి వ్యవసాయ భూమికి కలుపు కుంటున్నారు. ఇలా ఎవరికీ తోసినట్లు వారు కెనాల్ ఇరువైపులా ఉన్న మట్టి కుప్పలను తొలగిస్తూ కేనాలని ప్రమాద స్థాయి కి పడేవిధంగా చేస్తున్నారు. ఏదిఏమైనా అధికారులు ఇప్పటికైనా తక్షణమేస్పందించి అక్రమార్కుల పై చర్య తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

భూపాలపల్లి జిల్లా : పలిమేల, గణపవరం

మహబూబాబాద్ జిల్లా : మరిపేడ, కురవి, పెద్దవంగర, దంతాలపల్లి

ములుగు : కన్నాయిగూడెం, వరంగల్ : నడిగూడ

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364